


PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య




మంచిర్యాల హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | మంగళవారం 29, సెప్టెంబర్ 2026 | సంపుటి :1 సంచిక : 253 | పేజీలు : 8 , వెల.2.00



## రూ.5కే నాణ్యమైన భోజనం

# అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు

మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఉదయం ముషీరాబాద్ లో పర్యటించారు. ముందుగా బాగ్ లింగంపల్లి లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా నిర్వహించే స్ట్రీట్ వెండర్స్ కి సంబంధించిన ఎగ్స్ షాప్ ప్రారంభించారు. మహిళా సంఘాలకు 1.20 కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాలు చెక్కు అందించారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫారం అందించారు. ముషీరాబాద్ లోని బాగ్ లింగంపల్లి వార్డ్ 163 వద్ద 1.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ాచిఆ డ్రెయిన్ సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు,

2



# హైదరాబాద్ బీఆర్కే భవన్

# ఎదుట నిరసన

## పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్

దేశంలో పౌరుల ఓటు హక్కును కాలరాస్తూ 'ఓట్ల చోరీ' జరుగుతోందని మా నేత రాహుల్ గాంధీ చేసిన హెచ్చరికలు నేడు అక్షరాలా నిజమని తేలాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో లక్షలాది ఓట్లను అక్రమంగా తొలగించిన తీరును స్వయంగా ఎన్నికల కమిషనర్లే అంగీకరించడం దేశ ప్రజాస్వామ్యానికే పెను ముప్పని అన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు, టీపీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బీఆర్కే భవన్ ఎదుట నిరసన చేపట్టడం జరిగిందని అయన అన్నారు.

తరువాత పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ ,మహమ్మద్ అజారుద్దీన్ , ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఎన్నికల కమిషనర్కు వినతిపత్రం అందజేశామని అన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన ఓటు హక్కును కాపాడుకోవడానికి రాజ్యాంగాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ విభేదాలు పక్కనపెట్టి కలిసిరావాలి. ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించే వరకు కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని భట్టి అన్నారు.



2

## ఖైరతాబాద్ ఉప ఎన్నికలో దిమ్మ

# తిరిగే రిజల్ట్స్ వస్తాయి: దానం నాగేందర్

ఖైరతాబాద్ ఉప ఎన్నికపై దానం నాగేందర్ (ఋఋఎ చీఋత్రవఅఎవతీ) కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండదని స్పష్టం చేశారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. ఉప ఎన్నికలో దిమ్మ తిరిగే రిజల్ట్స్ వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎవడు కొడితే మైండ్ బ్లాక్ అవుతుందో.. అలా రిజల్ట్స్ ఉంటాయని కుండ బద్దలు కొట్టారు.



2

# ఇలాంటి ప్రభుత్వానికా నేను మద్దతు ఇచ్చింది: చిరాగ్

బిహార్‌లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై లోక్ జన్‌శక్తి పార్టీ (ఎల్జేపీ) అధ్యక్షుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న నేరాల నేపథ్యంలో సమ్రాట్ చౌధరి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.



2

## 'ప్రజల మధ్య ప్రశ్నిస్తే చెంపదెబ్బ..

# పేపర్ లీక్స్ గురించి అడిగితే లాఠీచార్జ్'

## ఎంపీల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై సుప్రీంకోర్టు


# సంచలన వ్యాఖ్యలు



2

ఎంపీల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇతరులకు మార్గదర్శకాలు ఇచ్చే ముందు మనం అద్దంలో చూసుకోవాలని జస్టిస్ జోయ్ మల్యా బాగ్చీ పవర్ ఫుల్ కామెంట్స్ చేశారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ల కాలయాపనపై విచారణ సందర్భంగా న్యాయవ్యవస్థపై విమర్శలు చేశారు. కోర్టుల్లో ఆయా పెండింగ్ కేసులను గుర్తు చేస్తూ ఫిరాయింపుల నిరోధక చట్టం విచారణపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

# మరో కీలక ప్రయోగానికి సిద్ధమైన స్పేస్ ఎక్స్.. భారత్ మీదుగా..



2



2

## టీఎంసీ పేరు, గుర్తు

# వివాదం.. ఈసీకి సుప్రీంకోర్టు కీలక డెడ్‌లైన్..

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పేరు, ఎన్నికల గుర్తుపై కొనసాగుతున్న వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు వర్గాలు తమ వాదనలు, అఫిడవిట్లు సమర్పించేందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది. ఆ ప్రక్రియ పూర్తైన తర్వాత మూడు నెలల్లోగా వివాదంపై తుది నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

అర్జున్ సమాచారం

# రూ.5కే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు

## ముషీరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్**

మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం ఉదయం ముషీరాబాద్ లో పర్యటించారు. ముందుగా బాగ్ లింగంపల్లి లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా నిర్వహించే స్ట్రీట్ వెండర్స్ కి సంబంధించిన ఎగ్స్ షాప్ ప్రారంభించారు. మహిళా సంఘాలకు 1.20 కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాలు చెక్కు అందించారు. విద్యార్థులకు స్కూల్ యూనిఫారం అందించారు. ముషీరాబాద్ లోని బాగ్ లింగంపల్లి వార్డ్ 163 వద్ద 1.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ాచిఅ డ్రెయిన్ సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసీ మున్సిపల్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడెఉతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ క్యాంటీన్లను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందని అన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రతిరోజూ కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే పేద, సామాన్య ప్రజలకు కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నాం. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం మహిళలకు ఆర్థిక వృద్ధి సాధించడానికి వారి చేత ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తుంది ప్రభుత్వం తరపున అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ శాశ్వత నిర్మాణాలతో, అన్ని సౌకర్యాలతో క్యాంటీన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రం సమీపంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించడం సంతోషంగా ఉంది. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నదే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోని మహిళలు కూడా పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలని కోరుతున్నాను. ప్రభుత్వం మహిళా సంఘాలకు గతంలో రూ.5 లక్షల వరకు అందించిన వడ్డీలేని రుణ పరిమితిని రూ.10 లక్షల వరకు పెంచింది. గత మూడు సంవత్సరాలుగా వడ్డీలేని రుణాలపై వడ్డీని కూడా ప్రభుత్వమే చెల్లిస్తోంది. మహిళా సంఘాల ద్వారా ఇందిరమ్మ క్యాంటీన్లు నిర్వహించడంతో పాటు, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, ఇతర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులను కూడా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటికే 600 బస్సులకు మహిళలను యజమానులను చేసింది పట్టణ ప్రాంతాల్లోనూ మహిళా సంఘాలకు ఈ అవకాశాలను విస్తరించాలనే ఆలోచన ఉంది. హైదరాబాద్ నగరంలోని మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించేందుకు అర్హత ఉన్న సంఘాలను గుర్తించి, 100 శాతం రీపేమెంట్ సామర్థ్యం ఉన్న మహిళా సంఘాలకు అవకాశం కల్పించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కమిషనర్ ని కోరుతున్నానని అన్నారు.

# ఖైరతాబాద్ ఉప ఎన్నికలో దిమ్మ తిరిగే రిజల్ట్స్ వస్తాయి: దానం నాగేందర్

**హైదరాబాద్,**

ఖైరతాబాద్ ఉప ఎన్నికపై దానం నాగేందర్ (ఋఖుఋఎ చీౖస్త్రవఅనవతీ) కీలక వ్యాఖ్యలు చేశారు. సర్ ప్రభావం ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉండదని స్పష్టం చేశారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. ఉప ఎన్నికలో దిమ్మ తిరిగే రిజల్ట్స్ వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎవడు కొడితే మైండ్ బ్లాక్ అవుతుందో.. అలా రిజల్ట్స్ ఉంటాయని కుండ బద్దలు కొట్టారు.

**బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతోంది..**

బీజేపీ సీఈసీని అడ్డంపెట్టుకొని ఓటు చోరీకి పాల్పడుతోందని దానం నాగేందర్ ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఓటు చోరీతోనే గెలిచారని ఆరోపణలు చేశారు. ఓటు చోరీకి పాల్పడకపోతే కిషన్‌రెడ్డి అసలు గెలిచేవారే కాదని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోనైనా జ్ఞనేశ్ కుమార్‌ను తొలగించాలని దానం నాగేందర్ కోరారు.

# 'ప్రజల మధ్య ప్రశ్నిస్తే చెంపదెబ్బ.. పేపర్ లీక్స్ గురించి అడిగితే లాఠీచార్జ్'

**ఇంటర్‌నెట్ డెస్క్:**

ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తను ఢిల్లీ మంత్రి పర్వేశ్ శర్మ చెంపదెబ్బ కొట్టడంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల మధ్య ప్రశ్నిస్తే, చెంపదెబ్బ కొడుతున్నారని, పేపర్ లీకుల గురించి మాట్లాడితే లాఠీచార్జి చేయిస్తున్నారని బీజేపీ ప్రభుత్వాలపై ఎక్స్‌లో ఆయన మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రశ్నిస్తే మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మైక్ స్విచ్ఛాఫ్ చేస్తారని విమర్శించారు.'ఇటీవలే ఢిల్లీలో ఓ ఆప్ కార్యకర్తను మంత్రి పర్వేశ్ వర్మ చెంపదెబ్బ కొట్టడాన్ని దేశమంతా చూసింది. మంత్రి కార్యాలయం ముందే రోడ్డును తవ్వారు. అదేంటని ఆ కార్యకర్త అడుగుతున్నారు. ఆ సమయంలో ఆయన చేతిలో కెమెరా ఉంది. అంతే.. మంత్రి పర్వేశ్ ఆయనపై చేయిచేసుకున్నారు. ఆయన చెంపపై కొట్టారు. ఓటు చోరీ కారణంగా ఎన్నికల్లో ఓడిపోతామనే భయం అలాంటి వారికి లేదు. అందుకే వారు ఇష్టమొచ్చినట్లు, అహంకారపూరితంగా ప్రవర్తిస్తున్నారు. ప్రజల ఓట్లు పొందకుండానే అధికారంలోకి వచ్చిన వారు ప్రజలను పట్టించుకోరు' అని రాహుల్ ట్వీట్ చేశారు.

# ఇలాంటి ప్రభుత్వానికా నేను మద్దతు ఇచ్చింది: చిరాగ్

**ఇంటర్నెట్ డెస్క్:**

బిహార్‌లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై లోక్ జన్‌శక్తి పార్టీ (ఎల్జేపీ) అధ్యక్షుడు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న నేరాల నేపథ్యంలో సమ్రాట్ చౌధరి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. మహిళలపై లైంగిక దాడులు వంటి నేరాలు పెరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోందని ఆయన మండిపడ్డారు. సోమవారం పట్నాలో మీడియాతో ఆయన మాట్లాడారు. బిహార్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ముఖ్యంగా మహిళలపై నేరాలు పెరుగుతుండడం ఆందోళనకరంగా ఉందన్నారు. 'మహిళలతో పాటు రాష్ట్ర ప్రజలను కాపాడడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్లు కనిపిస్తోంది. నేరాలు, నేరస్తులను సమ్రాట్ ప్రభుత్వం కట్టడి చేయలేకపోతోంది. ఇటువంటి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినందుకు నేను ఎంతో చింతిస్తున్నాను. నేరాలకు అడ్డుకట్ట వేయాలని, నేరస్తులను కఠినంగా శిక్షించాలని నేను ముఖ్యమంత్రి మళ్లీ విజ్ఞప్తి చేస్తున్నా' అని చిరాగ్ వ్యాఖ్యానించారు.

**చాలా అసహ్యంగా ఉంది**

బిహార్‌లో నేరస్తులు యథేచ్ఛగా నేరాలు చేసి తప్పించుకుంటున్నారని చిరాగ్ అన్నారు. ఇటువంటి పరిస్థితిలో కూడా ప్రభుత్వ చేతగానితనాన్ని చూసి తనకు చాలా అసహ్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నేరస్తులపై ప్రభుత్వానికి నియంత్రణ లేదని విమర్శించారు. నేరాలకు అడ్డుకట్ట వేయలేకపోతే దాని పరిణామాలు భవిష్యత్తులో తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. కాగా.. బిహార్‌తో పాటు కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమిలో ఎల్జేపీ భాగస్వామిగా ఉంది.

# టీఎంసీ పేరు, గుర్తు వివాదం.. ఈసీకి సుప్రీంకోర్టు కీలక డెడ్‌లైన్..

**ఇంటర్నెట్ డెస్క్:**

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పేరు, ఎన్నికల గుర్తుపై కొనసాగుతున్న వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరు వర్గాలు తమ వాదనలు, అఫిడవిట్లు సమర్పించేందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది. ఆ ప్రక్రియ పూర్తైన తర్వాత మూడు నెలల్లోగా వివాదంపై తుది నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. దీంతో మొత్తం వ్యవహారం నాలుగు నెలల వ్యవధిలో తేలేలా కాలపరిమితి ఏర్పడింది.అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పేరు, దాని రిజర్వ్‌డ్ ఎన్నికల గుర్తు అయిన 'పూలు-గడ్డి'పై పార్టీలోని రెండు వర్గాలు హక్కు కోరుతున్నాయి. ఒక వర్గానికి మమతా బెనర్జీ నాయకత్వం వహిస్తుండగా, మరో వర్గంలో రితబ్రత బెనర్జీ కీలకంగా ఉన్నారు. పార్టీ పేరు, గుర్తు, సంస్థాగత నియంత్రణ తమదేనంటూ ఇరు వర్గాలు ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాయి. ఈ వివాదంపై సెప్టెంబర్ 17న ఎన్నికల సంఘం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ పేరు, గుర్తుపై తుది నిర్ణయం వెలువడే వరకు ఇరు వర్గాలు వాటిని ఉపయోగించకూడదని ఆదేశించింది. రానున్న ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇరు వర్గాలకు ప్రత్యామ్నాయ పేర్లు, గుర్తులను కేటాయించింది. ఎన్నికల సంఘం మధ్యంతర ఉత్తర్వును సవాలు చేస్తూ మమతా బెనర్జీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అసలు పార్టీ పేరు, గుర్తును నిలిపివేయడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి డెడ్‌లైన్ విధించింది.

# ఎంపీల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

**ఢిల్లీ,**

ఎంపీల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇతరులకు మార్గదర్శకాలు ఇచ్చే ముందు మనం అద్దంలో చూసుకోవాలని జస్టిస్ జోయ్ మల్యా బాగ్చీ పవర్ ఫుల్ కామెంట్స్ చేశారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ల కాలయాపనపై విచారణ సందర్భంగా న్యాయవ్యవస్థపై విమర్శలు చేశారు. కోర్టుల్లో ఆయా పెండింగ్ కేసులను గుర్తు చేస్తూ ఫిరాయింపుల నిరోధక చట్టం విచారణపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజాప్రతినిధుల అనర్హత పిటిషన్ల ఆలస్యంపై ఈ పిటిషన్ విచారణ సందర్భంగా జస్టిస్ బాగ్చీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్పీకర్లకు కఠిన కాలపరిమితి విధించే ముందు కోర్టుల్లో ఉన్న కేసుల పెండెన్సీని కూడా గుర్తించాలని వ్యాఖ్యానించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్లు ఏళ్ల తరబడి నిర్ణయం తీసుకోకపోవడంపై ఈరోజు (సోమవారం) సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని గతంలో ఆదేశించినా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. శాసన వ్యవస్థ ఆలస్యాన్ని ప్రశ్నించే సమయంలో న్యాయస్థానాల్లోనూ కేసుల ప్రక్రియ వేగవంతం కావాలని జస్టిస్ జోయ్ మల్యా బాగ్చీ స్పష్టం చేశారు.

# మరో కీలక ప్రయోగానికి సిద్ధమైన స్పేస్ ఎక్స్.. భారత్ మీదుగా..

**ఇంటర్నెట్ డెస్క్:**

పునర్వినియోగ రాకెట్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న స్పేస్ ఎక్స్ సంస్థ కీలక ప్రయోగానికి సిద్ధమైంది. స్టార్‌షిప్ రాకెట్ సాయంతో బ్రాడ్‌బాండ్ శాటిలైట్‌లను కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు నేడు ప్రయత్నించనుంది. స్టార్‌షిప్‌కు సంబంధించి ఇది 14వ ప్రయోగం. ఈసారి ఆర్బిటాల్ పరీక్షలో భాగంగా స్టార్‌షిప్ భూమి చుట్టూ ఆరుసార్లు చెక్కర్లు కొట్టనుంది. భారత్ మీదుగా కూడా ప్రయాణించనుంది. ఈ క్రమంలో తొలిసారిగా స్టార్‌లింక్ వీ3 శాటిలైట్‌లను కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. భూమి చుట్టూ పలుమార్లు పరిభ్రమించే సామర్థ్యాన్ని, శాటిలైట్లను క్షక్ష్యలోకి ప్రవేశపెట్టే సమార్థ్యాలను నిరూపించేందుకు స్పేస్ ఎక్స్ ఈ ప్రయోగం నిర్వహిస్తోంది. ఈ ప్రయోగం విజయవంతమైతే పునర్వినియోగ రాకెట్ సాయంతో శాటిలైట్లు, ఇతర గ్రహాంతర మిషన్లు చేపట్టేందుకు మార్గం మరింత సుగమం అవుతుంది. ఇలాంటి మిషన్లకు పునర్వియోగ రాకెట్స్ అత్యంత అనువైనవన్న భావనతో ఎలాన్ మస్క్ సారథ్యంలోని స్పేస్ ఎక్స్ స్టార్‌షిప్ రాకెట్స్‌ను అభివృద్ధి చేస్తోంది. భారత కాలమానం ప్రకారం, నేటి సాయంత్రం 5 -7 గంటల మధ్య ఈ ప్రయోగం నిర్వహించనున్నారు. ఈ విశేషాలు ప్రపంచవ్యాప్తంగా లైవ్ స్ట్రీమ్ చేయనున్నారు.స్పేస్ ఎక్స్ తెలిపిన వివరాల ప్రకారం, దాదాపు 10 గంటల పాటు ఈ ప్రయోగం నిర్వహించనున్నారు. 26 స్టార్‌లింక్ వీ3 శాటిలైట్లను కక్ష్యలోకి ప్రవేశపెడతారు. ఈ పరీక్షలో రాకెట్ కక్ష్యలోకి చేరుకోవడం, శాటిలైట్‌లను కక్ష్యలోకి ప్రవేశపెట్టే విధానం, ఆ తరువాత నియంత్రిత విధానంలో భూమీ మీదకు మళ్లీ చేరుకోవడం తదితర దశలన్నీ క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. దాదాపు 275 కిలోమీటర్ల ఎత్తున ఉన్న కక్ష్యలో స్టార్‌షిప్ ఈసారి ఆరు సార్లు భూమి చుట్టు పరిభ్రమిస్తుంది. ప్రయోగం చివర్లో పసిఫిక్ సముద్రంలో స్ప్లాష్ డౌన్ (దిగుతుంది) అవుతుంది.చరిత్రాత్మక ఫ్లైట్5 ప్రయోగంలో స్టార్‌షిప్ హెవీ బూస్టర్‌ను ( రాకెట్ (ప్రాథమిక దశ) మళ్లీ ప్రయోగ టవర్ వద్ద క్యాచ్ చేసిన విషయం తెలిసిందే. ఈసారి మాత్రం శాటిలైట్లు కక్ష్యలోకి ప్రవేశపెట్టడంతో పాటు రాకెట్ గమనానికి సంబంధించి ఇతర కీలక అంశాలపై దృష్టిపెట్టనుంది. శాటిలైట్లను కక్ష్యలోకి ప్రవేశపెట్టే స్టార్‌షిప్ స్పేస్‌క్రాఫ్ట్‌తో పాటు హెవీ బూస్టర్ కూడా సముద్రంలో స్ప్లాష్ డౌన్ కానున్నాయి.

# ఘన సన్మాన కార్యక్రమం

**బద్వేలు**

బద్వేల్ మండల ప్రజా పరిషత్ సభ్యులు, జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా, బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో గల రాఘవేంద్ర గ్రాండ్ నందు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బద్వేల్ మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు సుందరరామిరెడ్డి అధ్యక్షుతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గౌరవ శాసన సభ్యురాలు శ్రీమతి డా. దాసరి సుధమ్మ , బద్వేల్ నియోజకవర్గ పరిశీలకులు,మాజీ ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి , బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి కూడా మాజీ చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కడప అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్ , బద్వేల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గోపాలస్వామి ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సింగసాని శివయ్య , బద్వేల్ కౌన్సిలర్లు బి.రమణ , ఆవుల శ్రీనివాసులు , రజిని ,. రామచంద్ర రెడ్డి , మన్యం సాంబశివ రెడ్డి శివ కోటి రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు ఇటీవల పదవీ విరమణ పొందిన సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు, జడ్పిటిసి సభ్యులకు సభాముఖంగా అభినందనలు తెలియజేయడం జరిగినది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి , కడప పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు, పార్టీ సూచించిన ప్రతి అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తూ, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చేసే వరకు అవిశ్రాంతంగా పోరాడాలని నాయకులు పేర్కొన్నారు.అనంతరం ఇటీవల పదవీకాలం పూర్తి చేసుకున్న జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవితకు బాసటగా ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం వీధుల్లో సైకిళ్ల సైన్యం!**

**కరణం చిక్కప్ప పాఠశాల మైదానంలో 1500 మందికి ఉచిత సైకిళ్ల పంపిణీ**

**విద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కుతూ ప్రజలకు అభివాదం చేసిన ప్రజాప్రతినిధులు**

కళ్యాణదుర్గ్ భావి భారత పౌరుల చదువుల ప్రయాణానికి రెక్కలు తొడుగుతూ, కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు చేపట్టిన సేవా సంకల్పం పట్టణ ప్రజల మనసులను దోచుకుంది. స్థానిక కరణం చిక్కప్ప ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఘనంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని దాదాపు 1500 మంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. పాఠశాలలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడే గ్రామీణ, పేద విద్యార్థులకు ఈ సైకిళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆకాంక్షించారు.

# హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ పనులకు రూ.337.90 కోట్లు మంజూరు

**అమరావతి**

:హంద్రీ-నీవా సుజల స్రవంతి (హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్) ప్రాజెక్టు ఫేజ్-2 పనులకు ప్రభుత్వం సవరించిన పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలోని ప్రధాన కాలువ లైనింగ్, సొరంగం పనుల కోసం మొత్తం రూ.337.90 కోట్లు కేటాయిస్తూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు (జీవో ఆర్‌టీ నెం. 554) జారీ చేశారు.గతంలో ఈ ప్యాకేజీ-2 పరిధిలోని పనులకు రూ.158.19 కోట్లతో పరిపాలనా ఆమోదం లభించింది. ఇందులో కి.మీ. 260 నుంచి 280 వరకు కాలువ లైనింగ్‌కు రూ.64.20 కోట్లు, కి.మీ. 280 నుంచి 300 వరకు లైనింగ్ పనులకు రూ.57.80 కోట్లు, కి.మీ. 285.100 నుంచి 287.100 మధ్య సొరంగం పనులకు రూ.36.19 కోట్లు కేటాయించారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్

ఆదివారం పేట గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేత



అర్జున్ సమాచారం./సెప్టెంబర్ 28.

హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మాజీ జెడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కన్నూరి శ్రీకాంత్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదివారం పేట గ్రామంలోని పలు సమస్యల పరిష్కారం కోసం మంత్రికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని అంతర్గత రోడ్ల అభివృద్ధితో పాటు రైతు వేదిక నుంచి బేగంపేట ఆర్‌అండ్‌బీ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేయాలని కోరారు. అలాగే పేదలకు 20 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు రూ.20 లక్షలు, బీసీ కమ్యూనిటీ హాల్‌కు రూ.40 లక్షలు, యాదవ సంఘం కాంపౌండ్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి, సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేసి అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలి

## -- హరిపురం సర్పంచ్ మెంగాని సమత తిరుపతి

అర్జున్ సమాచారం./సెప్టెంబర్28. ముత్తారం. రిపోర్టర్.



త్రాగునీటిని వృథా చేయకుండా ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించాలని హరిపురం సర్పంచ్ మెంగాని సమత తిరుపతి అన్నారు. సోమవారం ముత్తారం మండలం హరిపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, చేతిపంపుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలకు సర్పంచ్ ఆధ్వర్యంలో ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మెంగాని సమత తిరుపతి మాట్లాడుతూ.. ఇళ్లలో వినియోగించిన నీటిని వృథాగా పోనివ్వకుండా ఇంకుడు గుంతల్లోకి మళ్లిస్తే భూగర్భ జలాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఇంటికీ తప్పనిసరిగా ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచి, భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి, టెక్నికల్ అసిస్టెంట్ అంజన్న, వార్డు సభ్యులు అడ్డూరి మోహన్, రామంచ స్వరూప, రాజేష్, మేట్ రవి, అంగన్వాడీ టీచర్ శ్రీపెల్లి సరోజన, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుబాయిలో లో బతుకమ్మ సంబరాలు పోస్టర్ విడుదల చేసిన ఇండియన్స్ పీపుల్స్ ఫోరం కోఆర్డినేటర్ పెద్ది రవికుమార్ కురూమ

జన్నారం ప్రతినిధి: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 28:



జై హింద్ జై గల్ఫ్ అన్న అన్నలందరికీ నమస్కారం దుబాయ్ జెబల్ అలీ లాల్ క్యాంప్ ప్రాంతంలో ఉన్న సలీం మాల్ మార్కెట్ దగ్గర 27-09-2026 రాత్రి 09:00 గ్రావీ సమయంలో గల్ఫ్ సోదరులము ఒక్క చోట కలుసుకొని. అక్టోబర్ నెలలో తేది:17-10-2026 శనివారం రోజున మన తెలంగాణ ఆడబిడ్డలు పూలను పేర్చి భక్తి తొ పూజించే పండుగ బతుకమ్మ ఉ ఈ వేడుకని ఇండియన్ పీపుల్స్ ఫోరం దుబాయ్ ఆధ్వర్యంలో అల్కుస్ లో జరగబోతున్న సందర్భంగా ముందస్తుగా పోస్టర్ ను మేము రిలీజ్ చేయడం జరిగింది - ఇండియన్ పీపుల్స్ ఫోరం గురించి గల్ఫ్ సోదరులకు. అవగాహన చేశాము ఉ ఈ బతుకమ్మ సంబరాల కు దుబాయిలో లో ఉన్న ప్రతిఒక్కరు వచ్చి ఈ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చెయ్యగలరు ఈ కార్యక్రమంలో పెద్ది రవికుమార్ కురుమ. ఎగ్జిక్యూట్ నెంబర్ మదారపు పవన్ సాయి. చంద్ర శేఖర్ ఆజాద్. రమేష్ రెడ్డి.సాయిబాబా.దినేష్ .సాగర్ భీమన్న.రాజు. గణపతి బాలరాజు. శ్రీనివాస్.దేవయ్య. శ్రీనివాస్ గౌడ్. వేణు.మనోజ్. మహేష్ సుకేష్. మోహన్ లింగదాసు. తెలంగాణ గల్ఫ్ సోదరులు పాల్గొన్నారు

# కుక్కలు, కోతుల బెడదపై భీమారం యువత ఆగ్రహం

## --- రెండేళ్లుగా వినతులు.. అయినా పట్టించుకోని అధికారులు

భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 28:

భీమారం మండలంలో కుక్కలు, కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని భీమారం యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజల భద్రతకు ముప్పుగా మారిన ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భీమారం ఎంపీడీఓకు యువత వినతిపత్రం అందజేశారు. గత రెండేళ్లకు పైగా కాలంగా గ్రామంలో కుక్కలు, కోతుల సమస్యను పరిష్కరించాలని గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని యువత ఆరోపించింది. నిన్న సెప్టెంబర్ 27న బస్టాండ్ ప్రాంతంలో పిచ్చికుక్కల దాడిలో నలుగురు, అలాగే సెప్టెంబర్ 28న పాఠశాలకు వెళ్తున్న బాలికతో పాటు ఓ వృద్ధుడు కుక్కల దాడికి గురై గాయపడినట్లు యువత తెలిపారు.



దీంతో కేవలం రెండు రోజుల్లోనే కుక్కల దాడులకు ఆరుగురు గాయపడిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇంకెంతమంది గాయపడితే అధికారులు స్పందిస్తారు?" అంటూ యువత ప్రశ్నించింది. కుక్కలు, కోతుల బెడదను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. అంతేకాకుండా, గత రెండేళ్లుగా పలుమార్లు వినతిపత్రాలు అందించినప్పటికీ సమస్య ఎందుకు పరిష్కారం కాలేదో, ఇప్పటివరకు అధికారులు తీసుకున్న చర్యలేమిటో లిఖితపూర్వకంగా తెలియజేయాలని యువత ఎంపీడీఓను కోరింది. సమస్య పరిష్కారానికి తక్షణ కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో రామల్ల రాజ్‌కుమార్, గుడిమల్ల నరహరి, శ్రీహరి, మధు, సాయి కృష్ణ, సతీష్ తో పాటు పలువురు భీమారం యువత పాల్గొ న్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కుక్కలు, కోతుల బెడదపై అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని భీమారం యువత అధికారులను కోరుతున్నారు.

# విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభం





అర్జున్ సమాచారం/ సెప్టెంబర్ 28/ మంథని రిపోర్టర్.

మండలంలోని గుంజపడుగు గ్రామంలో హైస్కూల్‌కు వెళ్లే దారిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. గ్రామ ఉపసర్పంచ్ ఎల్క లక్ష్మి విద్యార్థుల ఇబ్బందులను సర్పంచ్ దండవేన సంధ్య దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన సర్పంచ్ సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. దీంతో సోమవారం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు రాకపోకల ఇబ్బందులు తొలగనున్నాయని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండవేన సంధ్య, ఉపసర్పంచ్ ఎల్క లక్ష్మి, వార్డు సభ్యులు దొడ్డిపట్ల శంకర్, దేవళ్ల లక్ష్మి, బోగే సదానందం, మాజీ వైస్ ఎంపీపీ ఉదారి శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి నగర్ పద్మశాలి సంఘానికి బీరువా విరాళం..

జన్నారం ప్రతినిధి: అర్జున్ సమాచారం సెప్టెంబర్ 28 :

తిమ్మాపూర్ (ఖానాపూర్) పద్మావతి నగర్ పంథా పద్మశాలి సంఘం కార్యాలయ రికార్డులను భద్రపరిచేందుకు దాదాపు 4 వేల విలువ చేసే నూతన ఇనుప బీరువాను వెన్నం అంజయ్య తమ తండ్రి చిన్నభీమయ్య జ్ఞాపకార్థం సోమవారం విరాళంగా అందజేశారు. ?ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు నడిమెట్ల రమేష్ మాట్లాడుతూ, సంఘానికి సంబంధించిన ముఖ్యమైన రికార్డులు, దస్త్రాలు భద్రపరచడానికి ఈ బీరువా ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ దాత వెన్నం అంజయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తిమ్మాపూర్ సదరు సంఘము అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి ఎనగందుల రమణ, సభ్యులు రామ్ చిన్న భీమన్న, బండారి భీమన్న హర్షం వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో పంథా అధ్యక్షులు నడిమెట్ల రమేష్, ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, ఉపాధ్యక్షులు కుందారపు రాజేష్, ప్రచార కార్యదర్శి నడిమెట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ సంఘాల వైఫల్యంతోనే సింగరేణి కార్మికులకు కష్టాలు

## -- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు

దసరాలోపు సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా చెల్లించాలి

అడ్రియాల గనిలో టీబీజీకేఎస్ గేట్ మీటింగ్.. భారీగా యూనియన్‌లో చేరిన కార్మికులు

అర్జున్ సమాచారం /.సెప్టెంబర్ 28 . రామగిరి రిపోర్టర్.



సింగరేణిలో జాతీయ సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ వైఫల్యం కారణంగానే కార్మికులు బొగ్గు ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, వైద్యం తదితర అంశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. సోమవారం అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు వద్ద టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య, ఫిట్ సెక్రటరీ వీవీ గౌడ్, బ్రాంచ్ సెక్రటరీ తిప్పారపు తేజ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఓవర్‌మెన్లు రాజేందర్, అనిల్‌రామ్‌తో పాటు పలువురు కార్మికులు టీబీజీకేఎస్‌లో చేరారు. వారికి మిర్యాల రాజిరెడ్డి గులాబీ కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో కార్మికులకు అవసరమైన వసతులు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం విఫలమవుతోందని ఆరోపించారు. నాణ్యమైన పనిముట్లు అందుబాటులో లేకపోవడం, అవసరమైన సిబ్బంది నియామకం జరగకపోవడంతో పని భారం పెరుగుతోందన్నారు. డ్రిల్ బిట్లు, బూట్లు అందడం లేదని, మ్యాన్ రైడింగ్, తాగునీటి సమస్యలు కూడా ఉన్నాయని కార్మికులు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. గనిలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజర్ పెంచలయ్యను కోరినట్లు చెప్పారు.

### హామీల అమలులో వైఫల్యం

యూనియన్ ఎన్నికల సమయంలో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ సంఘాలు కార్మికులకు అనేక హామీలు ఇచ్చి విజయం సాధించినప్పటికీ, అనంతరం వాటిని అమలు చేయడంలో విఫలమయ్యాయని రాజిరెడ్డి విమర్శించారు. టీబీజీకేఎస్ హయాంలో డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం కార్మికుల సమస్యలపై మరింత దృష్టి అవసరమని అన్నారు. మెడికల్ బోర్డుల్లో కార్మికులకు అన్యాయం జరుగుతోందని, 250 గజాల ఇంటి స్థలం, రూ.20 లక్షల వడ్డీలేని రుణం వంటి హామీల అమలుపై స్పష్టత లేదని ఆయన పేర్కొన్నారు.

### అవినీతిపై ఆరోపణలు

ప్రస్తుత గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల హయాంలో సింగరేణిలో అవినీతి పెరిగిందని రాజిరెడ్డి ఆరోపించారు. ఓబీ టెండర్లు, సోలార్ ప్లాంట్లు, పవర్ ప్లాంట్లు, ఎక్స్‌ప్లోజివ్స్ కొనుగోళ్లలో అక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. బ్లాస్టింగ్‌కు వినియోగించే పూర్ణి, జిలెటిన్ స్టిక్స్ అధిక ధరలకు కొనుగోలు చేయడం వల్ల సింగరేణిపై భారీ ఆర్థిక భారం పడుతోందని ఆరోపించారు. కార్మికులు సంస్థ వ్యవహారాలపై అవగాహన పెంచుకుని ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

### లాభాల్లో కార్మికులకు వాటా చెల్లించాలి

గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు. దసరాలోపే లాభాల్లో కార్మికులకు రావాల్సిన వాటాను ఎలాంటి కోతలు లేకుండా చెల్లించాలని కోరారు. సుమారు రూ.1,800 కోట్లకు పైగా లాభాలు వస్తాయని అంచనా ఉందని, లాభాల వాటా చెల్లింపులో కోతలు విధిస్తే ఇతర సంఘాలతో కలిసి ఆందోళన చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

### కార్మికుల వెన్నంటి టీబీజీకేఎస్

ఉద్యమ కాలం నుంచి కార్మికుల సమస్యలపై పోరాడుతున్న సంఘంగా టీబీజీకేఎస్ కొనసాగుతోందని రాజిరెడ్డి అన్నారు. గతంలో కారుణ్య నియామకాలను పునరుద్ధరించి 16 వేల మందికి పైగా ఉద్యోగాలు ఇప్పించామని, 650 మంది ఎస్టీలకు బ్యాక్‌లాగ్ పోస్టులు ఇప్పించినట్లు తెలిపారు. కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, తెలంగాణ ఇంక్రిమెంట్, కరెంట్ చార్జీల రద్దు, క్వార్టర్లకు ఉచిత విద్యుత్, ఏసీ సౌకర్యం వంటి కార్యక్రమాలను సాధించినట్లు వివరించారు. భవిష్యత్తులోనూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తమ సంఘం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జాయింట్ సెక్రటరీలు దేవ శ్రీనివాస్, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈసంపల్లి రమేష్, గట్టు శ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, జగ్గానీ యశ్వంత్, కేశవరావు, బ్రాంచ్ సెక్రటరీలు దాసరి మల్లేష్, గండి శ్రీనివాస్, డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వీరగోని సంతోష్ గౌడ్, సీహెచ్‌పీ ఇన్‌చార్జ్ బుద్దే ఉదయ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు పూసాల శేఖర్, గొర్రె క్రాంతి యాదవ్, కొప్పుల సురేష్, డివిజన్, ఫిట్ కమిటీ నాయకులు మాదాసి చంద్రయ్య, పెరిక రమేష్, పిట్టల సదయ్య, తరుణ్, రాజేష్, చిరంజీవి, గడ్డం మహేష్, రామరాజు, ఏఎల్‌పీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ శ్రీకాంత్, నాయకులు విజయ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవేన రాకేష్

# సంపాదకీయం...

## జిన్‌పింగ్‌ట్రంప్ భేటీపై ఉత్కంఠ

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అమెరికాలో మూడు రోజులపాటు పర్యటిస్తుండడంపై ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ పర్యటన ప్రపంచ వ్యవహారాలపై ప్రభావం చూపిస్తుందని, అమెరికాచైనా ద్విధ్రువ ఆధిపత్యం పెరగడానికి దోహదం చేస్తుందని రాజకీయ అంచనాలు వెలువడుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బీజింగ్‌కు వెళ్లి వచ్చిన కేవలం నాలుగు నెలల తరువాతనే ఈ పర్యటన జరగడం విశేషం. ప్రపంచం లోని రెండు శక్తివంతమైన దేశాలైన చైనా అమెరికా మధ్య సంబంధాలు స్థిరంగా కొనసాగించాలనే ఆసక్తి ఈ పర్యటన ఆంతర్యంలా కనిపిస్తోంది. కొన్ని రోజుల క్రితం రష్యా, ఇరాన్‌లతో వాణిజ్యం కొనసాగించే ఏ దేశంపైనైనా 100% వరకు సుంకాలు (టారిఫ్‌లు) విధించే అధికారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు అమెరికా కాంగ్రెస్ కట్టబెట్టింది. రష్యా, ఇరాన్‌లకు చైనా అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. అదే సమయంలో దక్షిణ కొరియా లోని బుసాన్‌లో అమెరికా చైనా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం గడువు కొద్ది వారాల్లో ముగియనుంది. అందువల్ల జిన్‌పింగ్ పర్యటనకు వాణిజ్య సంబంధాల పరంగా కూడా ప్రాధాన్యత కనిపిస్తోంది. ఇద్దరు అధ్యక్షుల మధ్య జరగనున్న ద్వైపాక్షిక చర్చల్లో కృత్రిమ మేధ వల్ల ప్రమాదం ఉందనే భయాలు, వాణిజ్యం, సాంకేతికత, తైవాన్ సమస్య, వ్యూహాత్మక ఖనిజాలు, అంతర్జాతీయ సంబంధాల్లో ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గించుకునే ప్రయత్నాలు ఇవి ప్రధానంగా చర్చకు రానున్నట్టు తెలుస్తోంది. అమెరికా చైనా భాగస్వాములుగా ఉండాలని, ప్రత్యర్థులు కాదని జిన్‌పింగ్ అమెరికా పర్యటనకు ముందు వ్యాఖ్యానించడం చెప్పుకోతగ్గది. కృత్రిమ మేధ విషయంలో ఇరుదేశాల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. అమెరికా తన సాంకేతిక ఆధిపత్యాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తుండగా, సాంకేతిక రంగంలో తన ప్రభావాన్ని విస్తరించేందుకు చైనా ప్రయత్నిస్తోంది. ఉద్యోగులపై ఏఐ పంజా ఈ వ్యూహంలో భాగంగా ఇటీవల బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో ప్రపంచ దక్షిణ దేశాల కోసం ఓపెన్ సోర్స్ ఎ3 సముదాయాన్ని ఏర్పాటు చేయాలని జిన్‌పింగ్ ప్రతిపాదించడం గమనార్హం. ఇక తైవాన్ సమస్య అమెరికా చైనా సంబంధాల మధ్య అత్యంత క్లిష్టమైన సమస్యగా కొనసాగుతోంది. ఈ విషయంలో చైనాతో ప్రత్యక్ష ఘర్షణకు వెళ్లకుండా వాస్తవ పరిస్థితులను పరిగణన లోకి తీసుకుని ఆచితూచి వ్యవహరించేందుకు ట్రంప్ ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే అమెరికా ఇప్పటికీ తన దీర్ఘకాలిక తైవాన్ విధానాన్ని కొనసాగిస్తోంది. అలాగే తైవాన్ రిలేషన్స్ యాక్ట్ కింద అమెరికాకు ఉన్న చట్టపరమైన బాధ్యతలను కూడా కొనసాగిస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సుమారు 42 శాతం వాటాను కలిగి ఉన్న ఈ రెండు దేశాలు ఇతర దేశ ప్రయోజనాలను పక్కన పెట్టి తమ పరస్పర ప్రయోజనాల కోసం మాత్రమే ఒప్పందాలు చేసుకుంటే ప్రపంచంలో ఒక రకమైన 'ద్వంద్వ ఆధిపత్యం' ఏర్పడుతుందని, ఇది అంతర్జాతీయ ప్రపంచ వ్యవస్థకు తీవ్రమైన విఘాతం కలిగించవచ్చన్న ఆందోళన కూడా కొన్ని దేశాల్లో వ్యక్తమవుతోంది. ఈ ఇద్దరు అధ్యక్షుల మధ్య భేటీ, తరువాతి పరిణామాలపై భారత్‌తోపాటు ఆసియా దేశాలు జాగ్రత్తగా అంచనా వేస్తున్నాయి. ఈ రెండు దేశాల మధ్య తాత్కాలిక ఒప్పందాలేమైనా కుదురుతాయా, లేక తమ సంబంధాల్లో మరింత స్థిరత్వం, స్పష్టత తీసుకువచ్చే ముఖ్యమైన పురోగతి సాధిస్తాయా లేక ఈ భేటీ ఆశించిన ఫలితాలు ఇవ్వకుండా మరింత ఉద్రిక్తతలకు దారి తీస్తుందా? అన్న ఆలోచనలో పడ్డాయి.

## పారుపల్లి గ్రామానికి టీజీఆర్టీసీ బస్సు.. గ్రామస్థుల హర్షం

-- సర్పంచ్ చొప్పరి సంపత్ కృషితో నెరవేరిన మారుమూల గ్రామం కల

-- గోదావరిఖని డిపో మేనేజర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్, గ్రామస్థులు

**అర్జున్ సమాచారం /సెప్టెంబర్ 28/ ముత్తారం రిపోర్టర్.**



మారుమూల ప్రాంతమైన పారుపల్లి గ్రామానికి టీజీఆర్టీసీ బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల రవాణా ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ చొప్పరి సంపత్ సమస్యను టీజీఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్సు సౌకర్యం కల్పించాలని పలుమార్లు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ విజ్ఞప్తికి స్పందించిన గోదావరిఖని డిపో మేనేజర్ జమ్మికుంట నుంచి గోదావరిఖని వెళ్లే టీజీఆర్టీసీ బస్సును పారుపల్లి గ్రామం లోపలికి నడిపేలా చర్యలు చేపట్టారు. సోమవారం బస్సు గ్రామంలోకి చేరుకోవడంతో ప్రజలు, మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. త్వరలోనే పెద్దపల్లి నుంచి నడిచే బస్సును కూడా గ్రామం లోపలికి వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేందుకు సహకరించిన గోదావరిఖని డిపో మేనేజర్‌కు సర్పంచ్, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ అంబటి చంద్రమౌళి, గ్రామ యూత్ అధ్యక్షుడు కారుపాకల శ్రీకాంత్, వీఆర్ తెలుగు టీవీ రాజశేఖర్, బైరాం రాజు, మాజీ వైస్ ఎంపీపీ తిరుమలరావు, పీక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం. 30 మందికి పైగా కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక

**జన్నారం ప్రతినిధి : అర్జున్ సమాచారం సెప్టెంబర్ 28:**


జన్నారంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ లిలయన్ జక్కు భూమేష్‌లి ఆధ్వర్యంలో, పొన్కల్ సర్పంచ్ లిజక్కు సుష్మ భూమేష్‌లి సహకారంతో, శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ లిడా. కస్తూరి సతీష్ కుమార్‌లి మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం సభ్యుల సమన్వయంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో వైద్య బృందం ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి శుక్లాలు (జఘ్నుతీఘ్మ్) తదితర సమస్యలను గుర్తించింది. పరీక్షల అనంతరం లి30 మందికి పైగా అవసరమైన రోగులను ఉచిత కంటి శస్త్రచికిత్సల కోసం కరీంనగర్‌లోని రేకుర్తి ఐ హాస్పిటల్‌కు పంపించే ఏర్పాట్లు చేశారు. లి శస్త్రచికిత్సకు వెళ్లే రోగులకు అవసరమైన లిఉచిత భోజనం, వసతి సౌకర్యాలనులి కూడా కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రీజియన్ చైర్‌పర్సన్ లిజక్కు భూమేష్‌లి మాట్లాడుతూ, కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు, అవసరమైన ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన చికిత్స పొందాలని సూచించారు. జన్నారం మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఉచిత వైద్య సేవలను అందించేందుకు ముందుకు వచ్చిన లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్య బృందం మరియు సహకరించిన నిర్వాహకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో లిరీజియన్ చైర్‌పర్సన్ జక్కు భూమేష్, రీజియన్ సెక్రెటరీ కస్తూరి సతీష్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బండారి మారుతి రాజు, సెక్రెటరీ గోలి రాము, ఐజ సభ్యులు అంజుతరావు, మల్యాల బాబు, నరేంద్రుల గోపి, పొన్కల్ ఉప సర్పంచ్ అప్పాల జలపతి, పొన్కల్ వార్డు సభ్యులులి తదితరులు పాల్గొన్నారు.






అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక


# ఆట





## కోహ్లీ అరుదైన మైలురాయి

వెస్టిండీస్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ మరో చారిత్రాత్మక మైలురాయిని అందుకున్నాడు. ఈ మ్యాచ్ లో మెరుపు సెంచరీ చెలరేగిన కోహ్లీ.. వన్డేల్లో 15,000 పరుగుల మార్క్‌ను దాటిన రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ఈ మైలురాయిని 303 ఇన్నింగ్స్‌లలోనే చేరుకున్నాడు. సచిన్ టెండూల్కర్ 15,000 వన్డే పరుగులు పూర్తి చేయడానికి 377 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. దీంతో 15,000 వన్డే పరుగుల మార్క్‌ను అత్యంత వేగంగా అందుకున్న బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు సాధించాడు. కాగా, ఈ మ్యాచ్ లో విండీస్ జట్టుపై 8 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం సాధించారు.



## విశ్రాంతి లేకుండా మ్యాచ్‌లు.. షెడ్యూల్‌పై సింధు తీవ్ర అసంతృప్తి

ఆసియా క్రీడల బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో భారత స్టార్ షట్లర్ పివి సింధు ఓటమి పాలయ్యారు. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో చెన్ యూ ఫీ (చైనా) చేతిలో 11-12, 21-18, 21-10 తేడాతో ఓడిపోయారు. అనంతరం సింధు మాట్లాడుతూ.. ఆసియా క్రీడల బ్యాడ్మింటన్ షెడ్యూల్ నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తగినంత విశ్రాంతి సమయం ఇవ్వకుండా వెను వెంటనే మ్యాచ్‌లు నిర్వహించారని పేర్కొన్నారు. 24 గంటల వ్యవధిలో మూడు సింగిల్స్ మ్యాచ్‌లు నిర్వహించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "24 గంటల వ్యవధిలో మూడు మ్యాచ్‌లు ఆడడం అనేది కేవలం మానసిక సన్నద్ధతకు సంబంధించిన విషయం మాత్రమే కాదు. సుదీర్ఘమైన మ్యాచ్‌లు జరిగినప్పుడు.. కచ్చితంగా శరీరానికి విశ్రాంతి అవసరం. ఆటలో మంచి స్థితిలో ఉన్నప్పటికీ విశ్రాంతి లేకపోవడం వల్ల అలసటతో కాళ్లు కదలవు. నేను మెరుగైన ఆట తీరు కనబర్చానని అనుకుంటున్నాను. కానీ, మ్యాచ్‌ల నిర్వహణ సమయాలు మరింత మెరుగ్గా ఉంటే బాగుండేది" అని సింధు పేర్కొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

# గులాబీ వ్యూహంతోనే కాంగ్రెస్...

హైదరాబాద్,

తెలంగాణలో మరోసారి హైవోల్టేజ్ రాజకీయం నడుస్తోంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీని వ్యూహాత్మకంగా దెబ్బతీసేందుకు, ఆ పార్టీ అగ్రనేతలను వారి సొంత గడ్డపైనే కట్టడి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పక్కా స్కెచ్ వేశారు. ఒకప్పుడు కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఇదే తరహా వ్యూహం అమలు చేసింది. ఇప్పుడు అదే వ్యూహాన్నే గులాబీ పార్టీపై అమలు చేసేందుకు సీఎం రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలపై సీఎం రేవంత్ ప్రత్యేకంగా కన్నేశారు. ఈ వ్యూహంలో భాగంగా ప్రతిపక్ష ముఖ్య నేతలను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వరుస బహిరంగ సభలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మొదట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో ఈనెల 30న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత వచ్చేనెల రెండో వారంలో హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేటలోనూ భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సర్వం సిద్ధమవుతోంది. ఈ రెండు నియోజకవర్గాల తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ టార్గెట్‌గా రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. కేసీఆర్ అసైన్డ్ భూముల లెక్కలు, గత ప్రభుత్వ హయాంలోని భూ ఆక్రమణలపై స్పష్టమైన లెక్కలు తేలాక, గజ్వేల్‌లో బహిరంగ సభను నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది. ఈ మూడు నియోజకవర్గాల్లో ముందుగా స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, ఆ తర్వాత పూర్తిస్థాయిలో రాజకీయ వ్యూహాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నారు. కేవలం మాటల యుద్ధమే కాకుండా అభివృద్ధి పనులతో ప్రజల ముందుకు వెళ్లి, ఆపై ప్రత్యర్థులపై రాజకీయ దాడి పెంచాలనేది ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. ఈ మూడు నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, బీఆర్ఎస్ అగ్రనేతలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బలమైన కాంగ్రెస్ నేతలకు ఇక్కడ ప్రత్యేక బాధ్యతలు అప్పగించనున్నారు. అభివృద్ధి ఎజెండాతో మొదలై ఫైనల్‌గా పూర్తిస్థాయి రాజకీయ వ్యూహంతో ముగిసేలా ఈ ప్రణాళికను అమలు చేస్తున్నారు.

# సంక్షోభంలో విద్యుత్ రంగం

హైదరాబాద్,

తెలంగాణలో విద్యుత్ రంగం మరోమారు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలోని కీలకమైన థర్మల్ పవర్ స్టేషన్లలో తలెత్తిన బొగ్గు కొరత, జల విద్యుత్ ఉత్పత్తిలో మందగమనం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెను సవాల్‌గా మారుతున్నాయి. ఎన్నికల హామీల అమలుతో పాటు పారిశ్రామిక, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాల్సిన తరుణంలో ఈ పవర్ క్రైసిస్ సర్కార్‌కు తీవ్ర తలనొప్పిగా మారుతోంది. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. మొత్తం 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్‌లో బొగ్గు నిల్వలు లేకపోవడంతో కేవలం 800 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతోంది. దీనికి తోడు నాణ్యత లేని బొగ్గును వాడవలసి రావడం వల్ల ప్లాంట్‌లోని రెండు యూనిట్లలో తీవ్ర సాంకేతిక లోపాలు తలెత్తి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం.. ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ ఉత్పత్తి జరగాలంటే థర్మల్ ప్రాజెక్టులలో కనీసం 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండాలి. అయితే, యాదాద్రి ప్లాంట్‌లో ప్రస్తుతమున్న నిల్వలు కేవలం మూడు నుంచి నాలుగు రోజులకు మాత్రమే సరిపోతాయని అధికారిక వర్గాలు చెప్తున్నాయి. దీన్ని బట్టి పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ విధానాలపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. సింగరేణి కాలరీస్ వద్ద తగినంత బొగ్గు నిల్వలు, బ్లాకులు అందుబాటులో లేకపోయినప్పటికీ, కేవలం జీ9 గ్రేడ్ బొగ్గును మాత్రమే వినియోగించే టెక్నాలజీతో యాదాద్రి ప్లాంట్‌ను ఎందుకు నిర్మించారని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకున్న ఈ నిర్ణయాల వల్లే రవాణా భారం పెరిగి, నేడు బొగ్గు కొరత ఏర్పడిందని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. మహానది కోల్ కీలిమిటెడ్, కోల్ ఇండియా నుంచి అదనంగా 5 మిలియన్ టన్నుల బొగ్గును కేటాయించాల్సిందిగా ఆగస్టు నెలలోనే టీజీ జెన్కో కేంద్ర ప్రభుత్వానికి, కోల్ ఇండియాకు లేఖ రాసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అధికారులు వెల్లడించారు. సెప్టెంబర్ చివరి నాటికి తగినంత బొగ్గును సమకూర్చుకోకపోతే మిగతా ప్రాజెక్టులు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొనే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి తక్షణమే బొగ్గును కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దసరా పండుగ నాటికి యాదాద్రి ప్లాంట్‌లో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలని స్పష్టం చేశారుమరోవైపు ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు రేవంత్ సర్కార్ దేశంలోని వివిధ బొగ్గు సరఫరా సంస్థలతో ముమ్మర చర్చలు జరుపుతోంది. ఏది ఏమైనప్పటికీ ఈ విద్యుత్ సంక్షోభాన్ని సమర్థవంతంగా అధిగమించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకుంటుందనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారింది.

# ఎన్నికలకు సిద్ధమౌతున్న కమలం

హైదరాబాద్,

రాబోయే ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల పోరుకు బీజేపీ ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, 5 కీలక మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ సమాయత్తమవుతోంది. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశానికి ఆయా మున్సిపల్ కార్పొరేషన్లు, ఎమ్మెల్సీ పరిధిలోని కీలక నేతలు హాజరై భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్న వేళ, అర్బన్ ఓటర్లతో పాటు విద్యావంతులు, యువత బీజేపీ వైపు మొగ్గు చూపేలా పక్కా కార్యాచరణను పార్టీ సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించడం, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును మరింత బిగించడంపై విస్తృతంగా చర్చించారు. ఓటరు నమోదు ప్రక్రియ నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు సమన్వయ లోపం లేకుండా ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ నాయకత్వం, కీలక నేతలకు బాధ్యతలు అప్పగించింది. వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికల బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా ఎమ్మెల్సీ అంజిరెడ్డిని నియమించారు. హైదరాబాద్-మహబూబ్‌నగర్- రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ నేత మల్క కొమురయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియోజకవర్గాల్లో విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకుని పోరాటాలు చేయాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి ఓటర్ల నమోదు అత్యంత కీలకమైన అంశం. దీన్ని గుర్తించిన బీజేపీ అధిష్ఠానం, ఈ నెల 27న హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై రాష్ట్ర స్థాయి ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది. ఈ రాష్ట్ర స్థాయి సదస్సు ముగిసిన వెంటనే, సంబంధిత నియోజకవర్గాల పరిధిలో జిల్లాల వారీగా వర్క్‌షాప్‌లు నిర్వహించి, ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను ఉద్యమ రూపంలో చేపట్టాలని నిర్ణయించారు. కొత్తగా డిగ్రీ పూర్తి చేసిన యువతను, పట్టభద్రులను పెద్ద సంఖ్యలో ఓటర్లుగా చేర్పించడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలకు టార్గెట్లు నిర్దేశించనున్నారు. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో పార్టీకి ఉన్న బలమైన ఓటు బ్యాంకును మరింత పటిష్టం చేసుకునే దిశగా 5 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల కోసం ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను బీజేపీ నియమించింది. ఈ 5 కార్పొరేషన్ల పరిధిలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక కమిటీలు దృష్టి సారించనున్నాయి. వార్డు, డివిజన్, బూత్ స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ, స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టడం, ప్రజలతో నిరంతరం మమేకమయ్యేలా కార్యక్రమాలు రూపొందించడం ఈ కమిటీల ప్రధాన బాధ్యత. రాష్ట్ర నాయకత్వం నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు పూర్తి సమన్వయంతో కదం తొక్కితేనే ఆశించిన ఫలితాలు సాధించగలమని సమావేశంలో స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి కాకుండా, ముందుగానే ఇన్‌ఛార్జ్‌లను రంగంలోకి దించడం, వర్క్‌షాప్‌ల ద్వారా శ్రేణులకు దిశానిర్దేశం చేయడం చూస్తుంటే.. అటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు ఇటు 5 కార్పొరేషన్లలో బలమైన శక్తిగా ఎదిగేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోందని స్పష్టమవుతోంది.

# 22 ఏపై బ్యాక్ స్టెప్...

హైదరాబాద్

తెలంగాణలో 22ఎ నిషేధిత భూముల వ్యవహారం ఇప్పుడు కేవలం రెవెన్యూ సమస్యగా కాకుండా.. రాజకీయంగా కూడా హాట్‌టాపిక్‌గా మారింది. సొంత భూములు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్న బాధితుల ఆవేదనకు తోడు.. బీఆర్ఎస్, బీజేపీ సహా ప్రతిపక్షాల ఆందోళనలు, అసెంబ్లీలో రగడ, ప్రభుత్వంపై వచ్చిన ప్రశ్నలు ఈ వ్యవహారాన్ని మరింత వేడెక్కించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం చర్చకు దారితీస్తోంది. ఇంతకాలం కఠినంగా ఉన్న ప్రభుత్వం.. ఇప్పుడు ఎందుకు సడలింపులు ప్రకటించింది? ప్రజా, రాజకీయ ఒత్తిడి పెరగడంతోనే వెనక్కి తగ్గిందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. 22ఎ జాబితాలో ఉన్న భూముల విషయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో పెద్ద సంఖ్యలో ఆస్తి యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గత కొంతకాలంగా చర్చనీయాంశంగా ఉంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రభుత్వ అనుమతులతో లేఅవుట్లు వేసుకుని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదురయ్యాయి. ఈ సమస్యపై అసెంబ్లీలో చర్చ జరిగిన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి 22ఎ సమస్యకు పరిష్కారం చూపేందుకు 12 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. అనుమతులు ఉన్న లేఅవుట్లలో పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించే విధానాన్ని తీసుకొస్తామని చెప్పారు. అంటే.. ఇంతకాలం 22ఎ జాబితాలో ఉందనే కారణంతో నిలిచిపోయిన ప్రతి ఆస్తిని ఒకే గాటన చూడకుండా, అనుమతులు ఉన్న లేఅవుట్లను ప్రత్యేకంగా పరిశీలించే దిశగా ప్రభుత్వం అడుగులు వేసినట్టయింది. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం మీద రాజకీయంగా పెద్ద ఎత్తున ప్రయోగించింది. 22ఎ జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు జ్యుడీషియల్ విచారణ, వైట్‌పేపర్, నిషేధిత భూముల పూర్తి వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. 22ఎ బాధితులతో కేటీఆర్ సమావేశమై ప్రభుత్వం భూ నిషేధిత జాబితాను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ఇవి బీఆర్ఎస్ చేసిన ఆరోపణలు మాత్రమేనని, వాటిపై ప్రభుత్వం భిన్నమైన వివరణ ఇచ్చిందని గమనించాలి. అదే సమయంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 22ఎ అంశాన్ని ప్రతిపక్షాలు ప్రధాన అస్త్రంగా తీసుకున్నాయి. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలో నిరసన తెలిపారు. ఇది కేవలం అసెంబ్లీ గోడల మధ్యే ఆగలేదు. 22ఎ జాబితాలో తమ భూములు చిక్కుకోవడంతో రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్న బాధితుల సమస్య కూడా బలంగా ముందుకొచ్చింది. ఒకవైపు ప్రతిపక్షాల విమర్శలు.. మరోవైపు భూముల యజమానుల ఆందోళనలు.. ఇంకోవైపు అసెంబ్లీలో వరుసగా చర్చలు జరగడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగిన వాతావరణం కనిపించింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ నిరసనలకు సంబంధించిన పరిణామాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో ఆ పార్టీ మధ్య రాజకీయ ఘర్షణను మరింత తీవ్రతరం చేశాయి. ప్రభుత్వం మాత్రం దీనిని వెనక్కి తగ్గడంగా కాకుండా.. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ప్రక్రియగా వివరిస్తోంది. 22ఎ వ్యవహారం అనేక రకాల భూములు, పాత రికార్డులు, కోర్టు వివాదాలు, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ పట్టా భూములు, లేఅవుట్లు వంటి అంశాలతో ముడిపడి ఉందని ప్రభుత్వం చెబుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా కొన్ని సందర్భాల్లో మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రైవేట్ భూముల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అసెంబ్లీలో వివరించారు. కానీ రాజకీయంగా చూస్తే మాత్రం మరో కథ వినిపిస్తోంది. బాధితుల నుంచి పెరుగుతున్న ఒత్తిడి.. బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రతిపక్షాల ఆందోళనలు.. అసెంబ్లీలో నిరంతర ప్రశ్నలు.. 22ఎ అంశంపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి నేపథ్యంలో ప్రభుత్వం పరిష్కార మార్గాన్ని వేగవంతం చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఒక సమస్యను పరిష్కరించేందుకు కొత్త విధానం ప్రకటించిందా? లేక సమస్య తీవ్రత రాజకీయంగా పెరగడంతో నష్టనివారణ చర్యలకు దిగిందా? అనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం 22ఎ జాబితాలోని మొత్తం భూములన్నీ ప్రైవేట్ భూములు కావు. అటవీ, ప్రభుత్వ, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్, వివాదాస్పద భూములు కూడా అందులో ఉన్నాయి. ప్రస్తుతం తీవ్రంగా చర్చకు వస్తున్నది ప్రైవేట్ పట్టా భూములకు సంబంధించిన సమస్య అని ప్రభుత్వం చెబుతోంది. అందుకే 22ఎ జాబితాలో ఉన్న ప్రతి భూమికి రిజిస్ట్రేషన్ అనుమతి వచ్చేసిందని భావించడం కంటే.. చట్టబద్ధమైన ప్రభుత్వ అనుమతులు ఉన్న లేఅవుట్లు, వాస్తవంగా ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న భూములు, వివాదాస్పద భూములను వేరు చేసి పరిష్కరించే ప్రక్రియ మొదలైందని చూడటం కీలకం. బాధితులు తమ భూములపై హక్కు, రిజిస్ట్రేషన్ కోరుతున్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం పాత రికార్డులు, గత ప్రభుత్వాల నిర్ణయాలు, అధికారుల స్థాయిలో జరిగిన తప్పిదాలను ప్రస్తావిస్తూ పరిష్కార చర్యలను ప్రకటిస్తోంది. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. 22ఎ సమస్యను ఇకపై పక్కన పెట్టే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. సమస్యపై రాజకీయ వేడి పెరగడంతో పాటు ప్రజల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా దీనిని ప్రభుత్వ అజెండాలో ముందుకు తెచ్చింది. ఊఓఆం, ఉఊఓఅ, ఆఉఅఖ వంటి సంస్థల ఆమోదం ఉన్న లేఅవుట్ల పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రకటించిన చర్యలు అందులో భాగంగానే చూడవచ్చు. అందుకే ఇప్పుడు తెలంగాణలో వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే "22ఎపై మొదట ఇంత కఠినంగా వ్యవహరించి.. చివరికి సడలింపులు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? ప్రజా ఆగ్రహం, ప్రతిపక్షాల పోరాటం, బాధితుల ఒత్తిడే ప్రభుత్వాన్ని ఈ నిర్ణయం వైపు నెట్టాయా?" దీనికి సమాధానం మాత్రం రాబోయే రోజుల్లో కొత్త మార్గదర్శకాలు, వాస్తవంగా ఎన్ని రిజిస్ట్రేషన్లు క్లియర్ అవుతున్నాయి, ఎంతమంది బాధితులకు ఉపశమనం లభిస్తోంది అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

# వెంటనే మోటార్లు నడిపి జలాశయాలను నింపాలి

గోదావరిలో వరద పోతుంటే.. బురద రాజకీయాలేనా

ఎల్‌నినోను కారణంగా చూపి బాధ్యత నుంచి తప్పించుకోవద్దు

నీళ్లు లేక సిద్దిపేటలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నడవని పరిస్థితి

ఎండిన రిజర్వాయర్లకు కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యమే కారణం

ఇప్పటికైనా కళ్లు తెరవండి.. మోటార్లు నడిపి గోదావరి నీటిని రిజర్వాయర్లకు మళ్లించండి

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు లేఖ

?లేఖలో పేర్కొన్న విషయాలు...

?గోదావరి జలాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ గారు కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవస్థను నిర్మించారు. ఇందులో భాగంగా 141 టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లను ఏర్పాటు చేశారు. గోదావరిలో వరద వచ్చినప్పుడు ఆ నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లను నింపితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఒకవైపు వర్షాభావ పరిస్థితులు.. మరోవైపు గోదావరిలో భారీ వరద ప్రవాహం ఉన్నా, ఆ నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపడంలో మీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం ఆందోళన కలిగిస్తోంది. నీళ్లు అందక పంటలు ఎండిపోతుంటే మీరు మాత్రం ప్రాజెక్టుల మీద రాజకీయాలు చేస్తూ పంటలు ఎండగొడుతున్నారు. గోదావరి జలాలను లిఫ్ట్ చేయకుండా చోద్యం చూస్తున్నారు.

?ఒకవైపు గోదావరిలో వరద ప్రవాహం కొనసాగుతుంటే, మరోవైపు అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్ రిజర్వాయర్ డెడ్ స్టోరేజీలో ఉన్నాయి. మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 13 టీఎంసీలు మాత్రమే ఉండడం ఆందోళన కలిగిస్తుంది. ఇక్కడ 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం అందుబాటులో ఉంది. మల్లన్న సాగర్ నిండుకుండలా మారితే హైదరాబాద్ తాగునీటి అవసరాలతో పాటు, మీరు చెబుతున్న మూసీ ప్రాజెక్టుకు కూడా ఇక్కడి నుంచి నీటిని తరలించే అవకాశం ఉంటుంది. కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్‌లోనూ 15 టీఎంసీలకు కేవలం 6 టీఎంసీలే ఉన్నాయి. ఇక్కడికి సైతం నీటిని ఎత్తిపోస్తే యాదాద్రి భువనగిరి జిల్లాలోని బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లకు ప్రయోజనం చేకూరుతుంది.

?ఎల్లంపల్లిలో నీటి ఎత్తిపోతలు ప్రారంభిస్తే మిడ్ మానేరు సహా అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు నీటిని తరలించడంతో పాటు హైదరాబాద్ తాగునీటి అవసరాలకు కూడా పూర్తి పరిష్కారం లభిస్తుంది. ఈ రిజర్వాయర్లను నింపడం వల్ల దాదాపు 5 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణానికి దోహదం చేసినట్లవుతుంది. ?మరోవైపు మిడ్ మానేరు దిగువన ఉన్న లోయర్ మానేరు డ్యాం (ఎల్.ఎం.డి.)లో ప్రస్తుతం 11 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఇక్కడికి నీటిని తరలిస్తే కరీంనగర్, వరంగల్ జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయి. పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాల్లోని రైతులు, ప్రజలకు ఎంతో మేలు చేసిన వారవుతారు.

?మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే.. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో మా ప్రభుత్వ హయాంలో నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీని మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించారు. ఈ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ కోసం రంగనాయక సాగర్ రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. అయితే రంగనాయక సాగర్‌లో నీళు లేకపోవడం వల్ల పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్వహణ ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితితో పామ్ ఆయిల్ సాగు చేస్తున్న రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నీటి కోసం రైతులు కళ్లల్లో వత్తులు వేసుకుని ఎదురు చూస్తుంటే, మీరు మాత్రం నదుల్లో వస్తున్న నీళ్లను లిఫ్ట్ చేయకుండా కిందకు వదిలిపెడుతున్నారు.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎస్వీబీసీ అద్భుత సేవలు.. భక్తులకు చేరువైన శ్రీవారి వైభవం

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఈ నెల 15.09.2026 నుంచి 23.09.2026 వరకు తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన సంగతి తెలిసిందే! శ్రీవారి దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు బారులు తీరారు. స్వామికి జరిగే కైంకర్యాలను ప్రత్యక్షంగా భక్తులకు చూపించి భక్తులను తరింపజేయడంతో ఎస్వీబీసీ ఛానల్ వందశాతం సక్సెస్ అయిందని చైర్మన్ శ్రీధర్ వర్మ అన్నారు. ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించడంతో సహకరించిన ప్రతి ఒక్కరికీ శ్రీధర్‌వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

×ఆయన మాట్లాడుతూ× 'తొమ్మిది రోజులపాటు బ్రహ్మోత్సవాలు లక్షలాది మంది భక్తుల నడుమ ఎంతో వైభవంగా జరిగాయి. స్వామివారు వివిధ అలంకారాలు, వాహన సేవల్లో భక్తులను దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలన్నీ భక్తులకు ఛానల్ ద్వారా లైవ్‌లో అందుబాటులో ఉంచాం. టిటిడి ఎస్వీబీసీకి ప్రోగ్రామ్స్ చేయడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు నృత్య బృందాలు భక్తుల్ని అలరించారు. వారందరికీ ధన్యవాదాలు. ఛానల్‌కు సంబంధించిన కెమెరా సిబ్బంది, లైవ్, యాంకర్లు.. ఇలా అన్ని శాఖలవారు ఈ తొమ్మిది రోజులు విశ్రాంతి లేకుండా కష్టపడ్డారు. తిరుమల కొండపై, మాఢవీదుల్లో సంచారకుల్లా తిరుగుతూ స్వామికి సంబంధించిన ప్రతి విషయాన్ని కెమెరాల్లో బంధించి భక్తుల ముందుకు తీసుకెళ్లారు. స్వామికి జరిగే వాహన సేవలు, నృత్యాలు తదితర అంశాలన్నీ యూట్యూబ్ షార్ట్స్, రీల్స్ రూపంలో టీటీడీ బలఎఇ సోషల్ మీడియా ద్వారా భక్తులకు అందుబాటు ఉంచాం. ఈ కార్యక్రమాలన్నీ చైర్మన్ హోదాలో దగ్గరుండి చూసుకునే అవకాశం దక్కడం నా పూర్వ జన్మ సుకృతం. దీనికి సహకరించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుగారికి, అధికారులు, సిబ్బంది అందరి సమన్వయ సహకారంతోనే భక్తులకు విస్తృత స్థాయిలో స్వామి కార్యక్రమాలను ఛానల్ ద్వారా భక్తుల ముందుకు తీసుకెళ్లగలిగాం' అని శ్రీధర్ వర్మ అన్నారు. ×ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, అలాగే బోర్డు మెంబెర్స్ అందరికి ఎస్వీబీసీ తరపున కృతజ్ఞతలు. అలాగే ముద్దాడ రవిచంద్ర గారు, అడిషనల్ ఈవో శ్రీ వెంకయ్య చౌదరి గారు, తిరుపతి జిల్లా ఎల్ ఎస్పీ సుబ్బారాయుడు, జేఈవో శరత్ గారు, చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీవీఎస్ఓ) మురళీకృష్ణ గారు, అలాగే ఇతర అన్ని శాఖల వారికి ఎస్వీబీసీ తరపున పేరుపేరున కృతజ్ఞతలు. అలాగే స్వామి కార్యక్రమలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు చేరవేయడంలో ప్రింట్, ఎలెక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్స్ ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.

# గాంధీ జయంతి నుంచి ఆందోళన

న్యూఢిల్లీ,

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. శనివారం లోగా ఆయన రాజీనామా చేయకపోతే గాంధీ జయంతి అయిన అక్టోబర్ 2 నుంచి దేశవ్యాప్త నిరసనలు చేపడతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. జ్ఞానేశ్ కుమార్ తప్పుకోకపోతే తమ ఆందోళనను దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు విస్తరింపజేస్తామని స్పష్టం చేశారు. భిజీత్ దీప్కే 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "రేపటిలోగా జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయకపోతే, సీజేపీ తన దేశవ్యాప్త నిరసనను అక్టోబర్ 2న ముంబైలో ప్రారంభించి, భారతదేశంలోని ఇతర నగరాలకు కూడా తీసుకువెళుతుంది. ఈ గాంధీ జయంతి నాడు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో దీప్కే మాట్లాడుతూ.. జ్ఞానేశ్ కుమార్‌ను ఈ దేశానికి అతిపెద్ద ద్రోహిగా, దేశ వ్యతిరేకిగా అభివర్ణించారు. "ఎన్నికల సంఘంపై వచ్చిన ఒక నివేదిక ప్రకారం జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. మన దేశంలో ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడమే ప్రజాస్వామ్యం. కానీ, జ్ఞానేశ్ కుమార్ సీఈసీ అయినప్పటి నుంచి, ఎవరు ఓటు వేయాలో, ఎవరు వేయకూడదో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ఇది ప్రజాస్వామ్యం కాదు, నిరంకుశత్వం. దీనికి ప్రధాన కారకుడు జ్ఞానేశ్ కుమార్" అని దీప్కే తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన 48 గంటల్లో పదవి నుంచి దిగిపోవాలని అల్టిమేటం జారీ చేశారు. ఎస్ఐఆర్, ఓటర్ డేటా యాక్సెస్, కొత్త ఓటర్ల నమోదు వంటి కీలక అంశాలపై ఎన్నికల సంఘంలోనే విభేదాలు తలెత్తాయని వస్తున్న వార్తల నేపథ్యంలో సీజేపీ ఈ ఆరోపణలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదే సమావేశంలో పార్టీ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ మాట్లాడుతూ.. ప్రస్తుత వ్యవస్థ దేశాన్ని ఒక పెద్ద ప్రహసనంగా మార్చేసిందని విమర్శించారు. "ఈ వ్యవస్థ అవినీతిమయమైంది, విఫలమైంది. దేశంలోని యువత మార్పును కోరుకుంటోంది. ప్రాథమిక మార్పులు అవసరమని వారు డిమాండ్ చేస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు

# జంతు ప్రేమికుల నిధులు ఏమౌతున్నాయి...

హైదరాబాద్,

ప్రముఖ యాంకర్, నటి రష్మి గౌతమ్ మరోసారి తన జంతుప్రేమను చాటుకున్నారు. మూగజీవాల సంక్షేమం విషయంలో ప్రభుత్వాలు, అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతు సంక్షేమం కోసం కేటాయించిన నిధులు ఎక్కడికి పోతున్నాయంటూ సోషల్ మీడియా వేదికగా సూటి ప్రశ్నలు సంధించారు. తనను వ్యక్తిగతంగా దూషించినా, విమర్శించినా తాను పట్టించుకోనని, కానీ అసలు సమస్యను మాత్రం ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఈ మేరకు రష్మి పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. "నన్ను తిట్టండి, అవమానించండి, సిగ్గుపడేలా మాట్లాడండి.. నేను అస్సలు పట్టించుకోను. కానీ, మీరు అధికారులను ప్రశ్నించడం ఎప్పుడు మొదలుపెడతారు? అసలు ప్రశ్న ఒక్కటే.. ఆ డబ్బు ఎక్కడికి పోతోంది?" అంటూ ఆమె తన పోస్ట్‌ను ప్రారంభించారు. దేశంలో జంతు సంరక్షణ శాలలు (యానిమల్ షెల్టర్లు) ఎందుకు అంత దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పశువైద్యశాలల్లో సరైన పరికరాలు, సౌకర్యాలు ఎందుకు లేవని ప్రశ్నించారు. వీధి కుక్కలు, పిల్లులకు వ్యాక్సినేషన్, సంతాన నియంత్రణ ఆపరేషన్లు ఎందుకు జరగడం లేదని నిలదీశారు. అలాగే, ఆవులు, గేదెల యజమానులకు సరైన మార్గదర్శకాలు ఎందుకు ఇవ్వడం లేదని, వన్యప్రాణులు జనావాసాల్లోకి ఎందుకు వస్తున్నాయని ఆమె వరుస ప్రశ్నలు సంధించారు. "ఇలాగే కొనసాగితే భవిష్యత్ తరాలకు పచ్చదనం అనేది మిగులుతుందా? నా పేజీలో కీబోర్డ్ వారియర్‌లా పోరాడితే మీకు ఎలాంటి ప్రయోజనం ఉండదు, కనీసం నా దృష్టిని కూడా ఆకర్షించలేరు. మీ సమయాన్ని, శక్తిని సరైన మార్గంలో ఉపయోగించి వ్యవస్థను ప్రశ్నించండి" అని రష్మి హితవు పలికారు. కేవలం ఆన్‌లైన్‌లో వాదించుకోవడం మానేసి, మార్పు కోసం అధికారులను నిలదీయాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. జంతు సంక్షేమం, పర్యావరణ పరిరక్షణపై రష్మి చేసిన ఈ వ్యాఖ్యలకు నెటిజన్ల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది.

# వాటర్ స్పోర్ట్స్ హబ్ గా ఏపీ

గాంధీనగర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జాతీయ క్రీడా హబ్‌గా, వాటర్ స్పోర్ట్స్ గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏపీ మంత్రి నారా లోకేష్ కీలక అడుగు వేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఎఅఅ) చైర్మన్ జై షాతో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఐసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి అంతర్జాతీయ క్రికెట్‌ను విజయవంతంగా నడుపుతున్నందుకు జై షాకు లోకేష్ అభినందనలు తెలిపారు. లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు కల్పించడం, ఐపీఎల్ మీడియా హక్కుల రికార్డు విక్రయం, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ప్రారంభం, మహిళా క్రికెటర్లకు పురుషులతో సమాన వేతనం అందించడం వంటి నిర్ణయాల్లో జై షా సాధించిన విజయాలను ఈ సందర్భంగా లోకేష్ ప్రత్యేకంగా కొనియాడారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, క్రీడా సాంకేతికత, యువత నైపుణ్యాభివృద్ధిని అనుసంధానిస్తూ ఏపీని నేషనల్ స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు సహకరించాలని జై షాను మంత్రి నారా లోకేష్ కోరారు. ముఖ్యంగా ఒలింపిక్ ఈవెంట్లైన సెయిలింగ్, రోయింగ్, విండ్‌సర్ఫింగ్, ఓపెన్ వాటర్ స్విమ్మింగ్, బీచ్ వాలీబాల్ వంటి వాటర్ స్పోర్ట్స్‌కు విశాఖపట్నాన్ని కో-హోస్ట్ నగరంగా మార్చేందుకు బిసిసిఐ, ఐసిసి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని టైర్-2, టైర్-3 నగరాల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఆంధ్రప్రదేశ్ అంతటా ఇండోర్ క్రికెట్ శిక్షణా అకాడమీల నిర్మాణానికి బీసీసీఐ నుండి సాంకేతిక మార్గదర్శకత్వం, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ స్థాయిల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పలు లీగ్‌ల వివరాలను మంత్రి లోకేష్ వివరించారు. గాంధీనగర్ ప్రీమియర్ లీగ్ స్ఫూర్తితో ఏపీలోని 175 నియోజకవర్గాల్లో 'అసెంబ్లీ ప్రీమియర్ లీగ్' నిర్వహించాలని యోచిస్తున్నట్లు తెలిపారు.

# గంజాయి రహిత సమాజమే లక్ష్యం.. చెన్నూర్‌లో పోలీసుల ముమ్మర తనిఖీలు

నార్కోటిక్ డాగ్ టీంతో లంబాడిపల్లి, ఎల్లక్కపేటలో విస్తృత సోదాలు



**చెన్నూర్, సెప్టెంబర్ 28: అర్జున్ సమాచారం,**

గంజాయి వినియోగం, విక్రయాలు, సరఫరాను అరికట్టి గంజాయి రహిత సమాజం నిర్మించడమే లక్ష్యంగా చెన్నూర్ పోలీసులు ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా చెన్నూర్ మండలం లంబాడిపల్లి శివారులోని మూతపడిన సింగరేణి మైనింగ్ ఏరియాలో నార్కోటిక్ డాగ్ టీంతో కలిసి చెన్నూర్ పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్ఐ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. గంజాయి సేవించే, విక్రయించే, సరఫరా చేసే వ్యక్తులపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు. పట్టణంలో అనుమానాస్పద ప్రాం తాలను గుర్తించి నార్కోటిక్ డాగ్ టీంతో తరచూ తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఎల్లక్కపేట గ్రామంలో గంజాయి సేవిస్తున్నారనే అనుమానం ఉన్న వ్యక్తుల ఇళ్లలో నార్కోటిక్ డాగ్ టీంతో కలిసి ముమ్మర తనిఖీలు నిర్వహించినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు.

# మండల స్థాయి ప్రజావాణికి మూడు దరఖాస్తులు




**అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 28, రామగిరి రిపోర్టర్:**

రామగిరి మండల కేంద్రంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన 13 మంది అధికారులు హాజరయ్యారు. ప్రజల నుంచి మొత్తం మూడు దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. తహసీల్దార్ శాఖకు సంబంధించిన భూ సమస్యపై ఒక దరఖాస్తు, అనుమతులు లేకుండా ఇళ్ల మధ్య నిర్వహిస్తున్న కిడ్స్ స్కూల్‌పై ఎంఈఓకు మరో దరఖాస్తు అందింది. అలాగే కల్వచర్లలో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి సంబంధించి మరో దరఖాస్తు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శైలజారాణి, తహసీల్దార్ సుమన్, ఎంపీవో సమ్మిరెడ్డి, ఎంఈఓ కొమురయ్య, హెల్త్ సూపర్‌వైజర్, ఏపీఎం పద్మ, ఏపీఓ, ఎలక్ట్రికల్ ఏఈ మౌనిక, హౌసింగ్ ఏఈ రేఖతో పాటు పోలీసు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆస్తి తగాదాలతో తమ్ముడి దారుణ హత్య: గుప్తనిధుల పేరిట అడవికి తీసుకెళ్లి గొడ్డలితో నరికి, పెట్రోల్ పోసి దహనం

**చెన్నూర్, అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 28:**

ఏడేళ్లుగా నడుస్తున్న ఆస్తి వివాదాలు ఓ వ్యక్తిలో కక్షను పెంచాయి. తాను ఏ పని మొదలుపెట్టినా అడ్డుపడుతున్నాడనే కోపంతో కన్న తమ్ముడినే సుపారీ గ్యాంగ్‌తో దారుణంగా హత్య చేయించిన ఘటన మంచిర్యాల జిల్లాలో తీవ్ర కలకలం రేపింది. ఒడ్డు సోమనపల్లి గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వెలుగుచూసిన కుడుకుల శ్రీనివాస్ దారుణ హత్య కేసు మిస్టరీని పోలీసులు సమర్థవంతంగా ఛేదించారు. సోమవారం చెన్నూరు రూరల్ సీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జైపూర్ ఏసీపీ కేసు వివరాలను వెల్లడించారు. నీల్వాయి గ్రామానికి చెందిన కుడుకుల రాజేష్, అతడి తమ్ముడు శ్రీనివాస్ (మృతుడు) మధ్య గత ఏడేళ్లుగా వ్యవసాయ భూమి, ఇంటి స్థలాల విషయమై తీవ్ర వివాదాలు జరుగుతున్నాయి. తమ్ముడిపై కక్ష పెంచుకున్న రాజేష్, అతడిని మట్టుబెట్టాలని పథకం రచించాడు. ఇందుకోసం తనకు వరుసకు బావమరిది అయిన దాకపల్లికి చెందిన గోదారి సమ్మయ్యను సంప్రదించాడు. ఈ హత్యాపథకం అమలు చేయడానికి సమ్మయ్య తన గ్రామస్తుడైన బల్లా కిష్టస్వామిని ఒప్పించి వెంట తెచ్చుకున్నాడు. హత్యకు ముందే రాజేష్ పలు దఫాలుగా సమ్మయ్యకు రూ. 95,000 అడ్వాన్స్‌గా ముట్టజెప్పాడు. గుప్తనిధులు ఉన్నాయని నమ్మించి శ్రీనివాస్‌ను నిందితులు తమ వలలో వేసుకున్నారు. ఈ నెల 20న సాయంత్రం శ్రీనివాస్ చెన్నూరు వస్తున్నట్లు తెలుసుకున్న రాజేష్, సమ్మయ్యకు సమాచారం ఇచ్చాడు. సమ్మయ్య చెన్నూరు బస్టాండ్ వద్ద శ్రీనివాస్‌ను కలిసి, ఇద్దరూ కలసి మద్యం సేవించారు. అనంతరం ఒడ్డు సోమనపల్లి అడవిలో గుప్తనిధుల ఆచూకీ ఉందని, తవ్వుకుందామని నమ్మబలికి తీసుకెళ్లాడు. అప్పటికే బల్లా కిష్టస్వామి పల్సర్ బైక్‌పై అసనాద్ చౌరస్తా వద్ద సిద్ధంగా ఉండగా, సమ్మయ్య దారిలో పెట్రోల్ బంకులో బాటిల్‌లో పెట్రోల్ కొనుగోలు చేశాడు. రాత్రి వేళ ముగ్గురూ కలిసి ఒడ్డు సోమనపల్లి అడవిలోకి వెళ్లారు. అడవిలో నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో వెనుకనుంచి సమ్మయ్య తన వెంట తెచ్చిన గొడ్డలితో శ్రీనివాస్ మెడ, కాళ్లు, చేతులపై విచక్షణారహితంగా నరికాడు. శ్రీనివాస్ తప్పించుకునేందుకు యత్నించగా కిష్టస్వామి పట్టుకున్నాడు. సమ్మయ్య తీవ్రంగా నరికి ప్రాణాలు తీశాడు. ఆనవాళ్లు దొరకకుండా ఉండేందుకు మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి పరారయ్యారు. మరుసటి రోజు (ఈ నెల 21న) చెన్నూరులో రాజేష్‌ను కలిసి హత్య పూర్తయినట్లు తెలపగా, రాజేష్ ఒప్పందం ప్రకారం మరో లక్ష రూపాయల నగదును వారికి ఇచ్చాడు. ఈ నెల 21న శ్రీనివాస్ కనిపించడం లేదని కుటుంబ సభ్యులు నీల్వాయి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదైంది.




దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో మొదట చెన్నూరు బస్టాండ్ వద్ద గోదారి సమ్మయ్యను అదుపులోకి తీసుకుని విచారించారు. అతడు ఇచ్చిన సమాచారంతో ఒడ్డు సోమనపల్లి అటవీ ప్రాంతంలో శ్రీనివాస్ కాలిన మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పారిపోయేందుకు యత్నిస్తున్న ప్రధాన సూత్రధారి కుడుకుల రాజేష్, సహ నిందితుడు బల్లా కిష్టస్వామిలను అసనాద్ చౌరస్తా వద్ద అరెస్ట్ చేశారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుంచి సుపారీ సొమ్ము రూ. 60,000 నగదు, హత్యకు ఉపయోగించిన గొడ్డలి, రెండు బైక్‌లు, సెల్‌ఫోన్లు, రక్తపు దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కేసు నమోదైన కొద్దిరోజుల్లోనే మిస్సింగ్ కేసు మిస్టరీని ఛేదించి నిందితులను పట్టుకున్న పోలీస్ బృందాన్ని జైపూర్ ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు. దర్యాప్తులో ప్రతిభ కనబరిచిన చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. కృష్ణ, నీల్వాయి ఎస్సై నాగరాజు, కోటపల్లి ఎస్సై రాజశేఖర్, భీమారం ఎస్సై రాజేందర్, హెడ్ కానిస్టేబుళ్లు శంకర్, బుజ్జిబాబు, కానిస్టేబుళు రవి, భరత్, సంపత్, వెంకన్న, రాజేందర్‌లను ప్రశంసించారు.

# ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం, జీర్ణోదరణకు శృంగేరి పీఠాధిపతుల అనుమతి.

**జగిత్యాల ప్రతినిధి ::అర్జున్ సమాచారం సెప్టెంబర్ 28::**

ఆలయం ప్రారంభోత్సవానికి రావాలని జగద్గురులను ఆహ్వానించిన మంత్రి. పుష్కరాల అనంతరం యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ చేయాలని నిర్ణయం

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలోని శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ, జీర్ణోదరణ శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం మార్పులు ఉన్నాయని శృంగేరి పీఠాధిపతి జగద్గురులు అన్నారు. ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనుల అనుమతి కొరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో శ్రీనివాస్ తో ధర్మపురి అగ్రహారం పెద్దలు సోమవారం శృంగేరి పీఠాధిపతి జగద్గురు స్వాముల వారిని సోమవారం దర్శించుకొని ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి పునరుద్ధరణ కోసం చేపడుతున్న పనులను వివరించారు. ఈసందర్భంగా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ జీర్ణోదరణ కు సంబంధించిన పత్రాలను జగద్గురులకు అందజేశారు. ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ శాస్త్ర, సాంప్రదాయాల ప్రకారం ఉందని నిర్మాణ పనులు ప్రారంభించాలని జగద్గురు స్వాములవారు అనుమతి ఇచ్చినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణకు ప్రభుత్వం ఇటీవల రూ. 10 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే.. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇటీవల భూమి పూజ పనులు నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణ పనుల అనుమతి కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శృంగేరి చేరుకున్న బృందం సభ్యులు ఆలయ విస్తరణకు శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం చేపడుతున్న పనులను జగద్గురువులకు వివరించారు. ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం ఉన్నాయని పనులు ప్రారంభించి వచ్చే గోదావరి పుష్కరాల లోపు పూర్తి చేయాలని జగద్గురులు సూచించారు.

ధర్మపురి లోని శ్రీ యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని జగద్గురులు సూచించగా 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాల అనంతరం యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు చేపడతామని మంత్రి లక్ష్మణ్ కుమార్ జగద్గురువులకు వివరించారు. శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తి అయిన తర్వాత ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని జగద్గురులను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆహ్వానించారు. మంత్రి గారి ఆహ్వానం మేరకు ఉగ్ర నరసింహ స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తానని జగద్గురులు మాట ఇచ్చారు. శ్రీ యోగ నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ పనులను గోదావరి పుష్కరాలు ముగిసిన వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా జగద్గురులు మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఆదేశించారు. జగద్గురుల ఆదేశాలతో పుష్కరాల అనంతరం నిధులు మంజూరు చేయించి శ్రీ యోగా నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ పనులు సైతం



చేపడతామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారికి తీర్థ ప్రసాదాలతో పాటు శేష వస్త్రాలను జగద్గురులు అందజేశారు ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణకు అనుమతి ఇవ్వడంతో పనులు ఉపందుకోనున్నాయి.

# స్తంభాన్ని ఢీకొన్న బైక్.. యువకుడి మృతి

సెంటినరీ కాలనీ పోస్టాఫీస్ వద్ద ఘటన

తీవ్ర గాయాలతో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి

తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు





రామగిరి, సెప్టెంబర్ 28: రామగిరి మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన యువకుడు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.

**అర్జున్ సమాచారం// సెప్టెంబర్ 28// రామగిరి రిపోర్టర్.**

రామగిరి ఎస్సై తాడవేన శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కమాన్‌పూర్ మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన బిజిగిరి సంజీవ్‌కుమార్ (22) బార్బర్‌గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. ఆదివారం రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో బైక్‌పై సెంటినరీ కాలనీ వైపు వెళ్తుండగా పోస్టాఫీస్ సమీపంలో బైక్ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది.

రక్తస్రావంతో రోడ్డుపై..

ప్రమాదంలో సంజీవ్‌కుమార్ తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో అటుగా వెళ్తున్న పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్ గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని సింగరేణి డిస్పెన్సరీకి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

కుటుంబంలో విషాదం

యువకుడి మృతితో రాజాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చిన్న వయసులోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడి తండ్రి యాదయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కేసు నమోదు.. దర్యాప్తు

ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, బైక్ వేగం, రహదారి పరిస్థితులు తదితర అంశాలపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరిస్తున్నట్లు వెల్లడించారు.

# మంథని నుంచి ఎర్రవల్లికి పాదయాత్ర చేస్తున్న యువకులకు కమాన్‌పూర్‌లో స్వాగతం

**అర్జున్ సమాచారం // సెప్టెంబర్ 28 // రామగిరి రిపోర్టర్**



మంథని నుంచి ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టిన యువకులకు సోమవారం సాయంత్రం కమాన్‌పూర్ క్రాస్‌రోడ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ కమాన్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ తిరిగి రావాలని, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురికి చెందిన బుర్ల వెంకటేష్, కొండ వెంకటేష్, లక్కేపూర్‌కు చెందిన మంథని బెన్నీ పాల్‌లు మంథని నుంచి ఎర్రవల్లికి పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో కమాన్‌పూర్ క్రాస్‌రోడ్‌కు చేరుకున్న వారికి బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ శంకర్, మండల యువజన అధ్యక్షుడు బొమ్మగాని అనిల్‌గౌడ్, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, కమాన్‌పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు మట్ట శంకర్, బోయిని బాలకృష్ణ, తోట రాజ్‌కుమార్, ఆడెపు శేఖర్, సాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్య: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమంలో విద్య, వైద్య రంగాల సమగ్ర పురోగతికి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యతనిస్తోందని వెల్లడించారు. సోమవారం వనపర్తి జిల్లాలో పర్యటించిన ఆయన, పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో రూ. 12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' భవనానికి, అలాగే రూ. 10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 'మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల' నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ రోమీలాతో కలిసి ఆయన ఈ శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. భావి తరాల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల అవసరాలను గుర్తించి, వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే కాస్మెటిక్ మరియు మెస్ ఛార్జీలను గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏకంగా 212 శాతం పెంచిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, మానసిక వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారంతో




కూడిన మధ్యాహ్న భోజనంతో పాటు ప్రతిరోజూ ఉదయం బలవర్ధకమైన అల్పాహారాన్ని కూడా విజయవంతంగా అందిస్తున్నామని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆధునిక విద్యకు దూరం కాకూడదనే సంకల్పంతో అత్యాధునిక మౌలిక వసతులతో పాఠశాల భవనాలను నిర్మిస్తున్నామని వివరించారు. గ్రామీణ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని రంగాల్లో సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా కేంద్రంలోని చారిత్రక నల్లచెరువును సందర్శించిన మంత్రి, మత్స్యకారుల ఆర్థిక స్వావలంబన, జీవనోపాధిని పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంలో భాగంగా చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, స్థానిక యువత ఉపాధికి తమ వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక









# ‘ది ప్యారడైజ్’లో ఆ సీన్‌పై ఇంత వివాదమా ..

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన ‘ది ప్యారడైజ్’ భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకొచ్చింది. రా అండ్ రస్టిక్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. మూడు రోజుల్లోనే రూ.136 కోట్ల గ్రాస్ సాధించినట్లు అధికారికంగా వెల్లడించారు. అయితే సినిమాకు కలెక్షన్లు వస్తున్నప్పటికీ.. ఇందులోని కొన్ని సన్నివేశాలు మాత్రం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యంగా హీరోయిన్ కయాదు లోహార్ పాత్రకు సంబంధించిన ఓ సన్నివేశంపై నెటిజన్లు పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేశారు. సినిమాలో కయాదు పోషించిన పాత్ర తన తండ్రి మరణం తర్వాత ఆయన మిగిల్చిన అప్పులను తీర్చేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆ క్రమంలో ఆమె బీ–గ్రేడ్ వీడియోల్లో నటించాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ సన్నివేశాలను ఆమె తల్లే స్వయంగా కెమెరాలో చిత్రీకరిస్తుంది. అంతేకాదు.. కూతురి నటనను చూసి తల్లి “నువ్వు సింగిల్ టేక్ ఆర్టిస్ట్‌వి బిడ్డా” అంటూ ప్రశంసిస్తుంది. ఈ సన్నివేశం ప్రేక్షకుల్లో భిన్నమైన స్పందనకు కారణమైంది. కూతురు అర్ధనగ్నంగా నటిస్తున్న సమయంలో కన్నతల్లి స్వయంగా వీడియో తీసి, పైగా ఆమెను ప్రశంసించడం ఏమిటంటూ పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. తల్లి పాత్రను ఇలా చూపించడం కుటుంబ విలువలకు విరుద్ధంగా ఉందని కొందరు విమర్శించారు. అసలు ఈ సన్నివేశాన్ని ఎందుకు రాశారు? ఇలాంటి సంభాషణను ఎలా పెట్టారు? అంటూ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ నేపథ్యంలో హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల స్వయంగా ఈ వివాదాస్పద సన్నివేశంపై స్పందించారు. ప్రేక్షకులు, నెటిజన్లు లేవనెత్తిన ప్రశ్నలకు నాని ప్రశ్నలు అడగగా.. శ్రీకాంత్ ఓదెల అసలు సన్నివేశం వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించారు.



# ఓటీటీలోకి వచ్చి 10 రోజులు దాటినా తగ్గని జోరు..

సినిమా ఓటీటీలోకి వచ్చిందంటే సాధారణంగా థియేటర్లలో దాని వసూళ్ల జోరు తగ్గిపోతుంది. ఇంట్లోనే మొబైల్, టీవీ లేదా ఇతర తెరలపై సినిమా చూసే అవకాశం రావడంతో థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గడం సహజం. కానీ మాస్ మహారాజా రవితేజ నటించిన ‘ఇరుముడి’ మాత్రం ఈ సాధారణ ట్రెండ్‌కు భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు చిత్ర బృందం, ట్రేడ్ వర్గాల సమాచారం చెబుతోంది. థియేటర్లలో విడుదలై 38 రోజులు పూర్తయిన సమయంలోనూ, మరోవైపు నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ ప్రారంభమై పది రోజులు దాటినప్పటికీ.. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు థియేటర్లలో సినిమాకు ప్రేక్షకుల స్పందన కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా వారాంతాల్లో కుటుంబ ప్రేక్షకులు థియేటర్లకు తరలిరావడం ‘ఇరుముడి’ ప్రదర్శనలకు ఊపునిస్తోంది.

# రాజమౌళి--సూర్య కాంబినేషన్‌పై మళ్లీ పెరిగిన ఆసక్తి. ..

దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, తమిళ స్టార్ హీరో సూర్య కాంబినేషన్‌పై ఎప్పటినుంచో సినీ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. వీరిద్దరూ కలిసి సినిమా చేయబోతున్నారనే వార్తలు చాలాకాలంగా వినిపిస్తున్నప్పటికీ.. ఇప్పటివరకు ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రాలేదు. తాజాగా చెన్నైలో జరిగిన ‘డోంట్ ట్రబుల్ ది ట్రబుల్’ కార్యక్రమంలో రాజమౌళికి ఇదే అంశంపై ప్రశ్న ఎదురవడంతో మరోసారి ఈ కాంబినేషన్ చర్చలోకి వచ్చింది. కార్యక్రమంలో యాంకర్ రాజమౌళిని సూర్యతో కలిసి సినిమా చేసే అంశంపై ప్రశ్నించారు. ఈ ప్రశ్న తనకు వస్తుందని ముందే ఊహించానని రాజమౌళి సరదాగా చెప్పారు. అయితే ప్రస్తుతానికి ఆ కాంబినేషన్‌కు సంబంధించిన ఎలాంటి వివరాలను వెల్లడించేందుకు ఆయన ఆసక్తి చూపలేదు. తాను ఏదైనా పెద్ద విషయాన్ని ఇప్పుడు బయటపెడితే.. అది వెంటనే ప్రధాన చర్చగా మారిపోతుందని రాజమౌళి పేర్కొన్నారు. ప్రస్తుతం తాను పాల్గొంటున్న కార్యక్రమం, ప్రమోట్ చేస్తున్న సినిమాకు సంబంధించిన విషయాల కంటే.. తను సూర్య కాంబినేషన్ గురించే అందరూ మాట్లాడుకునే పరిస్థితి వస్తుందని, అందుకే వివరాలు చెప్పడం లేదన్నట్టుగా ఆయన సమాధానం ఇచ్చారు. అయితే రాజమౌళి అక్కడితో ఆగకుండా అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచేలా ఓ చిన్న క్లూ ఇచ్చారు.



# ప్రేమతో కూడిన హృదయం

తమిళ అగ్ర నటుడు విజయ్ సేతుపతి ప్రధానపాత్రలో టాలీవుడ్ ఫిల్మ్ మేకర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన పాన్ ఇండియా యాక్షన్ డ్రామా ‘స్లమ్ డాగ్ : 33 టెంపుల్ రోడ్’. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సినిమా ప్రచారాన్ని మేకర్స్ వేగవంతం చేశారు. తాజాగా ఇందులో కీలకపాత్ర పోషిస్తున్న జరీనా వహాబ్ ఫస్ట్‌లుక్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. కొత్త సినిమాలు చూడండి ‘ప్రేమతో కూడిన హృదయం.. పోరాటాలతో నిండిన జీవితం’ అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో పొందుపరచిన క్యాప్షన్ జరీనా వహాబ్ పాత్రపై, ఈ సినిమా కథపై ఆసక్తిని పెంచింది. ఇందులో ఆమె జుబైదాగా కనిపించనున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా, దునియా విజయ్ విలన్‌గా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రానికి కెమెరా: సామ్ కె.నాయుడు, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, నిర్మాతలు: పూరీ జగన్నాథ్, చార్మీకౌర్, జె.బి.నారాయణ్‌రావు కొండ్రోళ్ల, నిర్మాణం: పూరీ కనెక్ట్స్.



# అమ్మ మనసును ఆవిష్కరిస్తూ..

అమ్మ స్థానాన్ని మించిన స్థానం ఈ జగత్తులో మరొకటి ఉండదు. ఓ స్త్రీ వృత్తి పరంగా ఎంత గొప్ప స్థానంలో ఉన్నా.. వ్యక్తిగతంగా అమ్మ స్థానానికి ఇచ్చేదే అసలైన విలువ. తాజాగా గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా తన సోషల్ మీడియా వేదికగా పంచుకున్న ఓ ఫన్నీ వీడియో ఈ విషయాన్నే వ్యక్తపరుస్తున్నది. 40ఏండ్ల వయసులో మాతృత్వంలోకి అడుగుపెట్టిన తర్వాత బిడ్డ పెంపకంలో పడిపోయి, చిన్న చిన్న విషయాలను కూడా అమ్మ ఎలా మరిచిపోతుందో ఈ వీడియోలో సహజంగా చూపించారు. రోజువారీ పనులు చేస్తూనే, వస్తువులు ఎక్కడ పెట్టామో హటాత్తుగా మర్చిపోవడం వంటి ‘మామ్ బ్రెయిన్’ ఘట్టాలతో భావోద్వేగ పూరితంగా, వినోదాత్మకంగా ఈ వీడియో సాగింది. పిల్లల పెంపకంలో నిమగ్నమైన తల్లి మానసిక పరిస్థితిని అద్దం పడుతున్న ఈ వీడియో.. ప్రియాంక షేర్ చేసిన క్షణాల్లో వైరల్ కావడం విశేషం. ముఖ్యంగా తల్లులు ఈ వీడియోపై కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 2022లో సరోగసీ ద్వారా మాల్టీ మేరీకి ప్రియాంక జన్మనిచ్చిన విషయం తెలిసిందే. అంతర్జాతీయంగా బిజీగా ఉన్నప్పటికీ, బిడ్డను మాత్రం వెంటతీసుకునే వెళ్తుంటారు ప్రియాంక.



# బెంగళూరులో పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**బెంగళూరు, సెప్టెంబర్ 28:**

బెంగళూరులో నిర్వహించిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. సమావేశంలో కమిటీ పరిధిలోని పలు అంశాలపై సభ్యులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ప్రజలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి అంశాలపై ఎంపీ వంశీకృష్ణ తన అభిప్రాయాలను వెల్లడించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పార్లమెంట్‌తో పాటు వివిధ కేంద్ర ప్రభుత్వ వేదికలపై ప్రస్తావిస్తూ వస్తున్న ఆయన, జాతీయ స్థాయి సమావేశాల్లోనూ తెలంగాణ ప్రయోజనాలు, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు తెలంగాణకు రావాల్సిన హక్కులు, నిధులు, అభివృద్ధి అవకాశాల కోసం పార్లమెంటరీ వేదికలను వినియోగించుకుంటామని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు.

# తడక శ్రీనివాస్‌ను పరామర్శించిన రామగిరి మండల పద్మశాలి సంఘం



**అర్జున్ సమాచారం /సెప్టెంబర్ 28 /రామగిరి రిపోర్టర్.**

రామగిరి: మండలం పన్నూరు గ్రామానికి చెందిన తడక శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది అనంతరం ఇంటికి వచ్చిన నేపథ్యంలో రామగిరి మండల పద్మశాలి సంఘం నాయకులు ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

మండల అధ్యక్షులు బండారి సదానందం, మండల ఉపాధ్యక్షులు చిలుమేరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఆడెపు వైకుంఠం, రత్నాపూర్ గ్రామ అధ్యక్షులు కట్టెకోల సంతోష్, బొద్దుల సురేష్, తాటికొండ శంకర్, కుంట శంకర్, చిందం కుమారస్వామి, దాసరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేండ్లగూడలోని అల్లంవారి కుంటను కాపాడాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రేండ్లగూడ వాసులు



**జన్నారం ప్రతినిధి : అర్జున్ సమాచారం సెప్టెంబర్ 28 :**

జన్నారం మండలంలోని రేండ్లగూడలోని అల్లం వారి కుంట సర్వే నంబర్ 160 161 లో 24 ఎకరాల కుంట లో ఉన్న భూమి కొంతమంది కబ్జా కోరులు ఈ భూమిని కబ్జా చేసినారు గ్రామస్తులు ఆరు రోజులు రిలే నిరాహార దీక్ష కూడా చేశారు ఈరోజు ప్రజావాణిలో కలెక్టర్ గారిని కలిసి విన్నవించినారు కలెక్టర్ గారు మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ గారిని అక్కడికి పంపి సర్వే చేయించి నివేదిక ఇయ్యమని జాయింట్ కలెక్టర్ గారికి చెప్పినారు ఈ కార్యక్రమంలో దాసరి తిరుపతి సముద్రాల శంకర్ ఆకుల మధు బాల్త సుధాకర్ అల్లం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగేపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ప్రభుత్వ యూనిఫాంల పంపిణీ

**అర్జున్ సమాచారం/సెప్టెంబర్ 28: రామగిరి రిపోర్టర్.**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫాంలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండవెన దివ్యసుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.



# హరిపురం కొత్తచెరువుకు ప్రత్యేక మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేయాలి

## -- ప్రజావాణిలో సర్పంచ్ మెంగాని సమత తిరుపతి వినతి

**అర్జున్ సమాచారం /సెప్టెంబర్ 28/ ముత్తారం రిపోర్టర్.**




మండలంలోని హరిపురం గ్రామ కొత్తచెరువును ఇతర గ్రామాల మత్స్యకార సొసైటీల్లో విలీనం చేయకుండా హరిపురం గ్రామానికి ప్రత్యేక మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. సర్పంచ్ మెంగాని సమత తిరుపతి ఆధ్వర్యంలో గ్రామస్థులు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మెంగాని సమత తిరుపతి మాట్లాడుతూ.. చెరువు నిర్మాణం నాటి నుంచి కొత్తచెరువు హరిపురం గ్రామ ఆధీనంలోనే ఉందని, చెరువుకు సంబంధించిన పన్నులను కూడా గ్రామస్థులే చెల్లిస్తున్నారని తెలిపారు. గ్రామంలో ముదిరాజ్ కులస్తుల సంఖ్య తక్కువగా ఉండటంతో ఇప్పటివరకు మత్స్యకార సొసైటీ ఏర్పాటు కాలేదన్నారు. దళితులు, ముదిరాజ్ కులస్తులను కలుపుకుని హరిపురం గ్రామానికే ప్రత్యేక మత్స్యకార సొసైటీ ఏర్పాటు చేయాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కొత్తచెరువును ఇప్పటికే మరో సొసైటీలో విలీనం చేసి ఉంటే ఆ నిర్ణయాన్ని రద్దు చేసి, హరిపురం గ్రామానికి ప్రత్యేక మత్స్యకార సొసైటీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుర్రాల రాజయ్య, యార రాజయ్య, ఎండి రాజ్ మహమ్మద్, రామంచ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 28. (స్టాఫ్ రిపోర్టర్)**

**మంచిర్యాల జిల్లా.**






మంచిర్యాల జిల్లా:సెప్టెంబర్ 28, 2026:ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సుందిళ్ల రాజయ్య తనకు చెందిన పట్టా భూమి నిషేధిత జాబితాలో ఉందని, సవరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కవ్వాల్ ఫిషర్మెన్ కో- ఆపరేటివ్ సొసైటీ సభ్యులు తమ సంఘంలో అనర్హులను తొలగించి అర్హత కలిగిన వారికి సభ్యత్వం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం కోమటిచేను గ్రామానికి చెందిన జాడి అనసూర్య తన భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కొరకు దరఖాస్తు చేసుకున్నానని, కాగా తన దరఖాస్తు కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు వెళ్లిందని, మంచిర్యాల జిల్లాకు మార్పు చేసి పథకం ప్రయోజనం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన ఆలేటి భాగ్యలక్ష్మి తనకు ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాజీపేట మండలం సోమగూడెం ట్యాంక్ బస్తీకి చెందిన భుఖ్య జ్యోతి కాజీపేట ఓపెన్ కాస్ట్ లో తన భూమి కోల్పోయానని, ఎంజాయ్మెంట్ సర్వేలో తన పేరు వచ్చినప్పటికీ కొందరు వ్యక్తులు తన పేరును తొలగించారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామానికి చెందిన తౌట సువర్ణ తనకు గ్రామ శివారులో భూమి ఉందని, రిజిస్టర్డ్ కొనుగోలు దస్తావేజు ద్వారా నేను కొనుగోలు చేసిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకుని దౌర్జన్యానికి పాల్పడుతున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండలం మేదరిపేట గ్రామానికి చెందిన షేక్ తాజుద్దీన్ తమ గ్రామంలోని బస్టాండు సమీపంలో అమర్చిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించి విద్యుత్ తీగలు తెగిపడడం, అగ్గి రవ్వలు రావడంతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండలం కొమ్మెర గ్రామానికి చెందిన నోముల సుప్రజ తాను ఎం పి హెచ్ డబ్ల్యు పూర్తి చేశానని, తనకు చెన్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య కార్యకర్తగా ఉపాధి అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన నసీం బేగం తన ఇంటి ప్రాంతంలో పారిశుధ్యం, మురుగు కాలువ శుభ్రతపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన బొడ్డుపల్లి రజిత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరై చివరి విడత ఫోటో అప్లోడ్ చేయడం జరిగిందని, బిల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 49 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలందించే కార్యాలయానికే దిక్కేది?

## -రేకుల షెడ్డులో మండల ప్రజా పరిషత్ కార్యాలయం!

## -జైపూర్ మండల ప్రజా పరిషత్‌కు కొత్త భవనం ఎప్పుడో?



**అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 28. (స్టాఫ్ రిపోర్టర్)**

**మంచిర్యాల జిల్లా.**

జైపూర్, సెప్టెంబర్ 28:ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాల్సిన జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. సుమారు 25 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిని ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో అధికారులు కార్యాలయ ప్రాంగణంలోని చిన్న రేకుల షెడ్డులో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజూ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాలయానికి వస్తుంటారు. అయితే కార్యాలయ భవనం పరిస్థితి చూసి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో అధికారులు, సిబ్బంది మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రజలకు సేవలు అందించాల్సిన కీలక కార్యాలయానికే సరైన భవనం లేకపోవడంపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతన మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. నూతన భవనం నిర్మిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందడంతో పాటు సిబ్బందికి సౌకర్యవంతమైన పని వాతావరణం ఏర్పడుతుందని పేర్కొంటున్నారు.

# ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మరో అవకాశం-- సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**అర్జున్ సమాచారం /సెప్టెంబర్ 28 /రామగిరి రిపోర్టర్.**





రామగిరి, మండలము రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గతంలో మంజూరైన ఇందిరమ్మ గృహాలను నిర్మించుకోలేకపోయిన లబ్ధిదారులకు మరో అవకాశం కల్పించినట్లు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. రత్నాపూర్ గ్రామాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పైలట్ గ్రామంగా గుర్తించి 328 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశారని తెలిపారు. వీటిలో 97 గృహాలు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. మిగిలిన లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోలేమని చెప్పడంతో వాటిని అధికారులు రద్దు చేసినట్లు తెలిపారు. అయితే రద్దైన జాబితాలోని పలువురు లబ్ధిదారులు తిరిగి ఇళ్లను నిర్మించుకుంటామని సర్పంచ్‌ను సంప్రదించారు. దీంతో జూలై 26న హైదరాబాద్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి లబ్ధిదారులకు మరో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. మంత్రి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఈ నెల 18న జరిగిన రామగిరి మండల అభివృద్ధి సమావేశంలోనూ లబ్ధిదారులకు మరో అవకాశం కల్పించాలని కలెక్టర్‌ను కోరినట్లు సర్పంచ్ తెలిపారు. తన విజ్ఞప్తికి స్పందించి మరో అవకాశం కల్పించిన మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఇందిరమ్మ గృహాలు మంజూరై నిర్మించుకోలేకపోయిన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్షణమే గ్రామపంచాయతీలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు కోరారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.